నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 11, ఏప్రిల్ 2026
16 పేజీలు



# వివోఎల.. చేతివాటం

**నిధుల రికవరీకి సంకటం**

**ఎంపిక చేసిన 20 గ్రామాల్లో కొనసాగుతున్న ఆడిట్**

**జిల్లావ్యాప్తంగా కోట్ల రూపాయల స్వాహా.....?**

**అవినీతిపరులకు అండగా..... రాజకీయ నాయకులు రికవరీ సాకుతో చర్యలు శూన్యం**

**అటకెక్కిన నిబంధనలు..... అవినీతికి రాజ మార్గాలు**

**రుణం మంజూరు ఒకరిది..... వివోఎ లపై పెత్తనం మరొకరిది**

గరిడేపల్లి (హుజూర్నగర్), ప్రభాతవార్త :

2వ పేజీలో..

# బడుల బలోపేతానికి.. బడిబాట




**బడి ఈడు పిల్లలను బడిబాట పట్టించేలా చర్యలు**

**గ్రామాల్లో ఉపాధ్యాయుల ప్రచారం**

**అందరి భాగస్వామ్యంతో ర్యాలీలు విద్యార్థుల పెంపు లక్ష్యంగా ప్రచారాలు**




ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా ఉపాధ్యాయులు ఇప్పటి నుంచే కృషి చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో బడిబాట కార్యక్రమం చేపట్టారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు చేరేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన నిర్వహిస్తున్నారు. ఉచిత పుస్తకాలు, యూనిఫాం అందజేస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా నిర్వహిస్తున్నారు. మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద సర్కారు బడుల్లో సౌకర్యాలను కల్పిస్తున్నారు. విద్యార్థుల్లో చదవడం, రాయడంలో సామర్థ్యాలను పెంపొందించేందుకు పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు. అనేక కార్యక్రమాలు అమలు చేస్తుండడంతో గత సంవత్సరం పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఈ క్రమంలోనే వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్యను మరింత పెంచేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ

2 లో..

# ఉపాధి హామీ పనులు త్వరిగతిన పూర్తి చేయాలి

**-కలెక్టర్ బి.చంద్రశేఖర్**

నల్లగొండ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

జిల్లాలో ఉపాధి హామీ పనుల ద్వారా చేపట్టిన అన్ని అభివృద్ధి పనులు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ భవనాలు, సీసీ రోడ్లు, అంగన్వాడీ సెంటర్ భవనాలు, పాఠశాలల ప్రహరీ గోడలు, ఫుడ్ స్టోరేజ్ గోడౌన్లు, అమ్మ ఆదర్శ పాఠశాల భవనాలు, ఆర్బి () భవనాలు తదితర నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని భవనాల్లో తాగునీటి సౌకర్యంకల్పించడంపై దృష్టి పెట్టాలని, హాస్టళ్లు, పాఠశాలల్లో టాయిలెట్స్, కిచెన్లు, తాగు నీటి సదుపాయాలు, ఆర్ఓ ప్లాంట్లు సమర్థంగా పనిచేసేలా చూసుకోవాలని చెప్పారు. చిన్న మరమ్మతులు ఉన్నా నిరక్ష్యం చేయకుండా వెంటనే పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని పనులు



2 లో..



2 లో..

# నిరుపేద మహిళల...నోట్లో మట్టి

**లక్షలో శ్రీనిధి రుణాల అవినీతిపై అధికారుల అలసత్వం**

**కష్టపడ్డ సొమ్ము స్వాహా చేయడంతో లబోదిబో మంటున్న కాసింపేట సంఘ సభ్యులు**

**తమ గోడును కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చేందుకు రంగం సిద్ధం**

**అవినీతికి పాల్పడ్డ వ్యక్తులపై చర్యలు తీసుకోకపోతే పోరుబాట**

**ఇప్పటికైనా సమగ్ర విచారణ చేసి అవినీతి నిగ్గు తేల్చాలని సభ్యుల డిమాండ్**

సూర్యాపేట, ప్రభాతవార్త

నిరుపేద మహిళలు ఆర్థికంగా వెసులుబాటు కల్పించేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మహిళలకు తక్కువ వడ్డీతో రుణాలను అందించేందుకు శ్రీనిధి పేరా నిరుపేద గృహిణిలకు రుణాలు మంజూరు చేస్తున్న విషయం తెలిసింది... అయితే ఇది కాస్త కొంతమంది స్వార్థపరులు నిరుపేద మహిళల రుణాలను కాజేసి తమ జేబులు

# ముక్కిపోయి... పురుగులు పట్టి



## జిల్లాలో మిగిలిపోయిన దొడ్డు బియ్యం

**రేషన్ డీలర్లకు తలనొప్పిగా మారిన దుస్థితి**

**టెండర్లు పిలిచినా ముందుకు రాని గుత్తేదారులు**

**సన్నబియ్యానికి తప్పని లెక్క పురుగుల బెడద**

**డీలర్ల మొరను ఆలకించని అధికారులు**

**ఉమ్మడి నల్గొండ జిల్లాలో ముక్కిపోతున్న 13.54 కోట్ల దొడ్డిబియ్యం**

యాదాద్రి భువనగిరి బ్యూరో
ప్రభాతవార్త

ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థలో తీవ్ర నిరక్ష్యం బహిర్గతమైంది. రేషన్ దుకాణాల్లో ఏడాదికిపైగా పేరుకుపోయిన దొడ్డు బియ్యం ముక్కిపోతూ, పురుగులు పట్టి పూర్తిగా వినియోగానికి అనర్హంగా మారుతోంది. కోట్ల రూపాయల విలువైన

2వ పేజీలో..

# బడుల బలోపేతానికి బడిబాట

## మొదటి పేజీ తరువాయి..

ఉపాధ్యాయులు గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుంది. విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఉపాధ్యాయులు తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించాలని కోరుతున్నారు. ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించే పనిలో నిమగ్నమయ్యారు. వివరాలను సేకరిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 950 ప్రభుత్వ 18 కేజీబీవీలు 9 ఆదర్శ పాఠశాలలు 15 ఎయిడెడ్, 25 గురుకుల పాఠశాలలు ఉన్నాయి. జిల్లాలో 23 మండలాలు 486 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. బడిబాటలో ఉపాధ్యాయులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా పాల్గొంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రతినిధులు తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఈనెల 23 పాఠశాలలకు చివరి పని దినం. 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ప్రభుత్వం ప్రకటించింది. ఈనెల 23 వరకు బడిబాట కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల వివరాలను సిద్ధం చేసుకుని వచ్చే విద్యా సంవత్సరం సర్కార్ బడుల్లో చేర్పించేందుకు సిద్ధమవుతున్నారు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వము ఎంతో ఖర్చు పెట్టి ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో కొందరు విద్యార్థులు చదువుకు దూరంగా ఉంటున్నారు. అన్ని సౌకర్యాలను కల్పించడంతోపాటు ఉచితంగా చదువుకు సంబంధించి మెటీరియల్ అందజేస్తున్నప్పటికీ విద్యార్థులు బడికి దూరంగా ఉండటంతో వారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించే చర్యలు కూడా చేపట్టింది. బడి ఈడు పిల్లలను గుర్తించేందుకు జిల్లాలో విద్యాశాఖ సర్వే చేపట్టింది. జిల్లాలో 160 మంది విద్యార్థులు బడికి దూరంగా ఉన్నట్లు సర్వేలో గుర్తించారు. ఈ సర్వేలో 73 మంది సీఆర్పీలు పాల్గొన్నారు. ఆరు సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలు 135 మంది 15 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలు 27 మంది బడికి దూరంగా ఉన్నట్లు గుర్తించారు. బడి బయట ఉన్న విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించే చర్యలు చేపట్టారు. పిల్లలను పనులకు పంపవద్దని తల్లిదండ్రులకు విద్యాశాఖ అధికారులు సూచించారు. పనులకు పంపితే చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలని ప్రభుత్వం నిర్ణయించి ఉపాధ్యాయుల కొరత లేకుండా నియామకాలు చేపట్టి ప్రభుత్వ విద్యను గ్రామీణ ప్రాంతాల్లో సైతం విస్తరింప చేస్తుంది. ఈ క్రమంలో బడుల్లో విద్యార్థులు లేకపోతే ప్రభుత్వ లక్ష్యం నెరవేరదని ఉద్దేశంతో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. బడి బయట ఉన్న పిల్లలను సైతం గుర్తించి పాఠశాలల్లో చేర్పించే కార్యాచరణ వేగవంతం చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి సర్కార్ బడుల్లో మరిన్ని కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేసే దిశగా ప్రభుత్వము చర్యలు చేపట్టింది.

# ముక్కి పోయి... పురుగులు పట్టి

## మొదటి పేజీ తరువాయి..

ఈ బియ్యం రేషన్ షాపుల గోదాముల్లోకుళ్లిపోతుండగా, అధికారులు మాత్రం నిరక్ష్యంగా వ్యవహరిస్తుండడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. జిల్లాలో సుమారు రూ.13.54 కోట్ల విలువైన దొడ్డు బియ్యం నిల్వలు నిరుపయోగంగా మారాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 773 మెట్రిక్ టన్నులు, నల్గొండ జిల్లాలో 9540 క్వింటాళ్లు, సూర్యాపేట జిల్లాలో 12084 క్వింటాళ్లు చొప్పున మొత్తం 2116 రేషన్ షాపుల్లో ఈ బియ్యం ఏడాదికాలంగా పేరుకుపోయింది. సరైన నిల్వలు లేకపోవడం, పంపిణీ లోపాలు, సమయానికి క్లియరెన్స్ లేకపోవడం ఈ పరిస్థితికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. నిల్వలుగా ఉన్న బియ్యం కాలపరిమితి దాటడంతో గింజలు ముక్కిపోవడం, పురుగులు పుట్టడం తీవ్రంగా పెరిగింది. కొన్ని రేషన్ షాపుల గోదాముల్లోని బియ్యం నుంచి దుర్వాసన వస్తుండటంతో అది పూర్తిగా పనికిరాని స్థితికి చేరింది. ఇలాంటి బియ్యాన్ని ప్రజలకు పంపిణీ చేయడం అసాధ్యంగా మారడంతో డీలర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు టెండర్లు పిలిచినా గుత్తేదారులు ముందుకు రావడం లేదు. నాణ్యత కోల్పోయిన బియ్యాన్ని కొనుగోలు చేయడానికి ఎవరూ ఆసక్తి చూపకపోవడంతో నిల్వలు అలాగే పేరుకుపోతున్నాయి. మరోవైపు, సన్నబియ్యం సరఫరాలో కూడా అసమానతలు ఉండటంతో డీలర్లకు డబుల్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాత బియ్యం తొలగించకుండా కొత్త సరఫరాలు పంపడం వల్ల రేషన్ షాపుల గోదాములు నిండిపోతున్నాయి. రేషన్ డీలర్లు పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా సరైన స్పందన లేకపోవడం గమనార్హం. పాడైన బియ్యం తమ వద్ద ఉంచితే బాధ్యత ఎవరిది అనే ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ప్రభుత్వానికి కోట్ల నష్టం వాటిల్లుతున్నప్పటికీ సమస్య పరిష్కారంలో ఆలస్యం జరుగుతుండడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది. ప్రజా పంపిణీ వ్యవస్థపై నమ్మకం దెబ్బతినే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి పాడైన బియ్యాన్ని తొలగించి, సరఫరానిల్వల వ్యవస్థను పటిష్టం చేయాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. లేదంటే పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. యాదాద్రి జిల్లాలో రేషన్ షాపుల్లో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం వివరాలు....యాదాద్రి భువనగిరి జిల్లాలో 7,73,536 కిలోలు (సుమారు 773.5 మెట్రిక్ టన్నులు) దొడ్డు బియ్యం నిల్వలు గత ఏడాదికాలంగా రేషన్ షాపుల్లోనే మగ్గుతున్నాయి. అడ్డగూడూరు మండ్నల లో 50,738 కిలోలు, ఆలేరు మండలంలో 43,021 కిలోలు, ఆత్మకూర్ (ఎం)లో 40,923 కిలోలు, భువనగిరి మండలంలో 44,492 కిలోలు, భువనగిరి అర్బన్‌లో 20,505 కిలోల దొడ్డు బియ్యం నిల్వ ఉన్నాయి . బీబీనగర్ మండలంలో 34,328 కిలోలు, బొమ్మలరామారం మండలంలో 27,823 కిలోలు, చౌటుప్పల్ మండలంలో 63,626 కిలోలు, గుండాల మండలంలో 45,313 కిలోలు, ఎం.తుర్కపల్లి మండలంలో 25,597 కిలోలు , మోటకొండూరు మండలంలో 23,623 కిలోలు, మోత్కూర్ మండలంలో 44,606 కిలోలు, నారాయణపూర్ మండలంలో 69,438 కిలోలు, పోచంపల్లి మండలంలో 38,843 కిలోలు, రాజపేట మండలంలో 44,266 కిలోలు, రామన్నపేట మండలంలో 64,355 కిలోలు, వలిగొండ మండలంలో 55,925 కిలోలు, యాదగిరిగుట్ట మండలంలో 36,114 కిలోల చొప్పున గత ఏడాదిగా రేషన్ షాపుల్లోనే దొడ్డు బియ్యం, పురుగులుపట్టిముక్కిపోతున్నాయి.

# ఉపాధి హామీ పనుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు త్వరిగతిన పూర్తి చేయాలి

## మొదటి పేజీ తరువాయి..

నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. స్కూల్ టాయిలెట్స్‌ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని, పిల్లలకు రక్షణ ఉండేలా ప్రహరీగోడ నిర్మించాలని, అంగన్వాడి పాఠశాలల పనులు క్వాలిటీ గా ఉండాలని, ప్రభుత్వ భవనాల నిర్మాణం పట్ల నిరక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా తాగు నీరు సమృద్ధిగా అందించాలని, బోర్లకు ఏమైనా మరమ్మతులు ఉంటే బాగు చేయించుకోవాలని, నీటి సరఫరా లో లీకేజీ లేకుండా రిపేర్ చేయించాలిని, నీటి సరఫరా లో ఎలాంటి సమస్య తలెత్తకుండా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు .ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సమయానికి పూర్తైతేనే ప్రజలకు పూర్తిస్థాయి ప్రయోజనం అందుతుందని, అందుకు అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ సి ఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, పంచాయతీ రాజ్ యస్ ఈ రామచంద్రారెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి ,ఇతర శాఖల ఇంజనీరింగ్ అధికారులు హాజరయ్యారు.

# నిరుపేద మహిళల... నోట్లో మట్టి

## మొదటి పేజీ తరువాయి..

నింపుకుంటున్నారు... దీనికి నిదర్శనమే... సూర్యాపేట పట్టణ పరిధిలోని నాలుగో వార్డ్ శ్రీనిధి సంఘ బంధం బిపికె అవినీతికి అడ్డు లేకుండా పోయింది... ఇక్కడే అసలు కథ ఆ సంఘ బంధం అధ్యక్షురాలీ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని.. అక్కడే విధులు నిర్వహించే విలేజ్ బుక్ కీపర్ లక్షల్లో శ్రీనిధి డబ్బులు స్వాహా చేసినట్లు సమాచారం.. దీనిపై స్థానిక గ్రామ ప్రజలు అవినీతిని బట్ట బయలు చేయడం గమనార్హం ఈ నేపథ్యంలో తన అవినీతి గుట్టు రట్టు కావడంతో... అవినీతి పై విచారణ చేస్తే పరువు పోతుందని స్థానిక ప్రజల సంఘ బంధం సభ్యుల బతిలాడి బామాలి చేసిన. దొంగతనాన్ని తప్పించుకునేందుకు రికార్డులను చూపిస్తానని కమిటీ సభ్యులను మభ్యపెట్టింది... ఈ సంఘటన జరిగి మూడు రోజులు దాటిన ఆ అవినీతి వి బి కే నేటికీ రికార్డులను చూపించక పోవడంతో అవినీతికి మరింత ఆద్యం పోసినట్లు అర్థమవుతుంది.. ఇదేమని కొందరు ప్రశ్నిస్తే... తనను అధికారులు కూడా ఏం చేయలేరని... ఈ అవినీతిలో కొంత డబ్బు సంబంధిత అధికారుల కు ముట్ట చెప్పానని... సన్నితుల వద్ద అవినీతి వి.బి.కె గప్పాలు కొడుతున్నట్లు తెలుస్తోంది.. మెప్మాఅధికారుల అలసత్వం..సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డు కాసింపేటలో శ్రీనిధి సంఘ బంధం లో జరిగిన లక్షల కుంభకోణ జరిగిన సంబంధిత మెప్మా అధికారులు అలసత్వం వహించటం పలు అమ్మానాన్నలకు తావిస్తుంది ఇంత జరిగినా అటువైపుగా అధికారులు విచారణ సమగ్ర విచారణ చేయకపోవడం ఏమిటి అని స్థానిక ప్రజలు సంఘ బంధ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. కలెక్టర్ తీసుకెళ్ళేందుకు రంగం సిద్ధంనిరుపేద మహిళలైన తమ సొమ్ము రుణాలపేరా కట్టకుండా తాము ఇచ్చిన సొమ్ము స్వాహా చేసిన వి బి కే పై సమగ్ర విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను కలిసి తమ గోడును వినిపించుకునేందుకు సంఘ బంధం కమిటీ సభ్యులు రంగం సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది.. ఇప్పటికైనా మెప్మా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పోరాటానికి సిద్ధపడక తప్పదని సభ్యులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.

# వివోఏల చేతివాటం..

**గరిడేపల్లి (హుజూర్నగర్), ప్రభాతవార్త**

శ్రీనిధి పథకంలో వెలుగు చూస్తున్న అవినీతి బాగోతాలు సంఘ బంధాలను, సమ భావన సంఘాలను, శ్రీనిధి ని నిర్వహించే అధికార యంత్రాంగాన్ని కుదిపేస్తుంది..... ఎవరో చేసిన తప్పులు అందరికీ చుట్టుకునే పరిస్థితి నెలకొంది...... జిల్లా వ్యాప్తంగా మండలాల్లో ఉన్న సంఘ బంధాల పరిధిలో పనిచేస్తున్న కొంతమంది వివోఏల చేతివాటం శ్రీనిధి పథకం మెడకు ఉరితాడుల చుట్టుకునే పరిస్థితి నెలకొంది..... మండలాల్లో సంఘ బంధాల ద్వారా సర్వీస్ అందిస్తున్న వివోఏలు డిఆర్డిఏ పరిధిలో ఉన్నారు. దీంతో విఓఏల పై శ్రీనిధి అధికార యంత్రానికి ఎలాంటి అధికారం ఉండదు. శ్రీనిధి ద్వారా రుణాలు మంజూరు చేస్తున్న అధికార యంత్రాంగం ప్రభుత్వ నిబంధనల ప్రకారం రుణం పొందిన సభ్యులు తమ బ్యాంకులో ఉన్న సేవింగ్ అకౌంట్ లో నెలవారి డబ్బులను వేసి శ్రీనిధి అకౌంట్ లోకి బదిలీ చేయాల్సి ఉంది, సమ భవన సంఘాల మహిళల బలహీనతను, నిరక్షరాస్యతను, బ్యాంకు లావాదేవీలపై అవగాహన లేని కారణంగా వీటన్నిటి ఆసరా చేసుకుని వివో ఏ లకు సంఘ సభ్యుల నుంచి డబ్బులు వసూలు చేసే అధికారం లేకున్నప్పటికీ నిరంతరం సభ్యుల డబ్బులను వివోఏలు వసూలు చేస్తున్నది అన్నమాట వాస్తవం.... ఈ విషయం మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికార యంత్రంగానికి మొత్తం తెలిసిందే... అయినప్పటికీ నిబంధనలను అమలు చేయడంలో అధికారుల చిత్తశుద్ధి లోపించటం కారణంగా, దీనిని అదునుగా తీసుకొని కొంతమంది వివోఏలు ఏకంగా సమ భావన సంఘం సభ్యుల నుంచి రికవరీ రూపంలో వసూలు చేసిన డబ్బులపై చేతివాటం ప్రదర్శించడంతో అంతా అవినీతిమయంగా మారింది... ఇలా వివోఏలు డబ్బులు వసూలు చేసి పక్కదారి పట్టిస్తున్న విషయం తెలిసినప్పటికీ వీరిపై ఎలాంటి అధికారం లేని శ్రీనిధి జిల్లా అధికారులు చర్యలు తీసుకోలేక పోతున్నారు.... వీరంతా డిఆర్డిఏ పిడి పరిధిలో పనిచేస్తుండడంతో ఎలాంటి చర్య అయినా డిఆర్డిఏ ద్వారానే తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో రుణం ఒక పథకం నుంచి మంజూరు చేస్తుండగా ఆ డబ్బులు రికవరీ విషయంలో అవినీతికి పాల్పడుతున్న సిబ్బంది మరొక శాఖ పరిధిలో ఉండటంతో గందరగోళంగా పరిస్థితి తయారయింది. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకున్న కొంతమంది వివోఏలు ఎలాంటి భయం లేకుండా రికవరీ చేసిన డబ్బులను పక్కదారి పట్టిస్తున్నారు. కొంతమంది అవినీతి వివో ఏలపై చర్యలు తీసుకుంటే వారు పక్కదారి పట్టించిన డబ్బులు రికవరీ చేయటం ఇబ్బందిగా మారుతుందన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి పదేపదే అవకాశాలు అధికార యంత్రం కల్పిస్తుంది. దీనిని అలుసుగా తీసుకొని మరికొందరు ఇదే దారిలో ముందుకు సాగే పరిస్థితులు నెలకొన్నాయని కొంతమంది వివోఏ లే చెప్పటం విశేషం.. చేతివాటం ప్రదర్శించి రుణం పొందిన సభ భావన సంఘాల డబ్బులను పక్కదారి పట్టిస్తున్న వివోఏ లకు ఆయా మండలాల్లోని స్థానిక కార్యాలయంలో పనిచేసే సిబ్బంది కూడా సహకరిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ నోట ఆ నోట.... వివో ఏలు చేసిన నిర్వాకం సమ భావన సంఘాల మహిళలకు తెలియడంతో వారంతా ఉరుకుల పరుగుల మీద తమ సంఘం అధ్యక్షురాలు తీసుకొని బ్యాంకులో తాము కట్టిన డబ్బుల విషయంపై ఆరా తీయడం మొదలుపెట్టారు.. కొన్ని మండలాల్లో సమ భావన సంఘ సభ్యులకు వివో ఏలు అవలంబిస్తున్న తీరుపై పత్రికలలో కథనాలు రావడంతో రుణం పొందిన మహిళలు వివో ఏళ్లకు డబ్బులు ఇవ్వడం నిలిపివేశారని సంఘ బంధం అధికారుల ద్వారా తెలిసింది. జిల్లా వ్యాప్తంగా కొంత మంది విఓఏలు చేసిన ఈ అవినీతి నిర్వాకంతో రుణాలు పొందిన సంఘాల నుంచి రికవరీ చేయడం కష్టంగా మారుతుంది అన్న అభిప్రాయాలను కొంతమంది శ్రీనిధి జిల్లా అధికారులు చెప్పటం ఆందోళన కలిగించే విషయం. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం ఎంపిక చేసిన 20 గ్రామాల్లో శ్రీనిధి పథకం ద్వారా మంజూరైన రుణాల పై సంఘ బంధాల కార్యాలయాల్లో స్పెషల్ టీం ద్వారా ఆడిట్ నడుస్తున్న విషయం విధితమే...... ఇప్పటికే 16 మండలాల్లో ఆడిట్ పూర్తయింది. ఇప్పటివరకు జరిపిన ఆడిట్లో అనేకమంది వివోఏలు లక్షల రూపాయలు అవినీతికి పాల్పడ్డట్టు బయల్పడింది...... కానీ అధికారికంగా ఆడిట్ అధికారులు సంబంధిత విషయాన్ని నివేదిక రూపంలో జిల్లా అధికారులకు అందించాల్సి ఉంది.... మరో వారం రోజుల్లో మిగిలిన నాలుగు గ్రామాల్లో ఆడిట్ పూర్తి అయిన అనంతరం పూర్తి నివేదికను ఆడిట్ అధికార బృందం జిల్లా అధికారులకు అందచేయనున్నారు. అధికారికంగా ఆడిట్ సిబ్బంది నివేదిక అందించిన అనంతరం ఏ స్థాయిలో డబ్బులు పక్కదారి పట్టాయో పూర్తిగా తేలనుంది. చేతివాటం ప్రదర్శించి డబ్బులు స్వాహా చేసిన వివో ఏలపై జిల్లా ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే......

## మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా మోదీరాందేవ్ నియామకం

నార్కట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 10

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవ కమిటీని ఏర్పాటు చేస్తూ శుక్రవారం జి.ఓ. నం.174 జారీ చేసింది. ఈ కమిటీకి మాజీ ఎంపీ వి.హెచ్. హనుమంతరావును చైర్మన్‌గా, ఇతరులను వైస్ చైర్మన్‌లుగా, పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్‌ను కన్వీనర్‌గా నియమించింది. ఈ సందర్భంగా పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే వంటి మహనీయుని పేరుతో ఏర్పడిన కమిటీలో చోటు దక్కడం తనకు గౌరవంగా భావిస్తున్నానన్నారు. గత 16 సంవత్సరాలుగా విద్యార్థుల హక్కుల కోసం, తెలంగాణ ఉద్యమంలో నిరంతరంగా పోరాటం చేసిన తన సేవలను గుర్తించి కన్వీనర్ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్, కమిటీ చైర్మన్ వి.హెచ్. హనుమంతరావు తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏప్రిల్ 11న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించే ప్రధాన కార్యక్రమంతో పాటు, రాష్ట్రంలోని జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో నిర్వహించే పూలే జయంతి ఉత్సవాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేసే పార్టీ కాంగ్రెస్



కట్టంగూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త,

మండలంలోని కలిమెర గ్రామానికి చెందిన సర్పంచి తోటకూరి జలజ యాదయ్య, ఉప సర్పంచి కమ్మంపాటి లింగమ్మ యాదయ్య గౌడ్, వార్డ్ సభ్యులు తండు గిరిబాబు గౌడ్, కత్తుల యాదగిరి, మహాలక్ష్మి, పాలోజు వెంకట్ చారిలు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి విప్, నకిరేకల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తుందని, గ్రామాభివృద్ధి కోసం కృషి చేసే ప్రతి ఒక్కరినీ పార్టీ స్వాగతిస్తుందని తెలిపారు. పార్టీ బలోపేతానికి కొత్తగా చేరిన నాయకులు, ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మిట్టపల్లి శివశంకర్, సుంకరబోయిన వెంకన్న, దుగనవెల్లి మాజీ సర్పంచి పాల్లెబోయిన యాదయ్య, సీనియర్ నాయకులు చోల్లేటి లింగాచారి, మాజీ ఉపసర్పంచ్ నాగోజు వెంకటాచారి, కాంగ్రెస్ నాయకులు తోటకూరి చంద్రయ్య, చింత గిరి, గోశాల తండు సైదులు గౌడ్ , చింత మధు, చింత ఎల్లేష్, గద్దపాటి జానికి యాదగిరి, మాజీ వార్డ్ మెంబర్ కత్తుల వెంకన్న, వేముల సతీష్, తండు రవి, కత్తుల శంకర్, కత్తుల వెంకన్న, కత్తుల హరికృష్ణ, కత్తుల సాయికిరణ్, చల్లేటి యాదగిరి, వరికుప్పల పాపయ్య, కుంచం శారద లింగయ్య, కత్తుల ప్రసాద్, ప్రసాద్ పాల్గొన్నారు.



## 16న ప్రజా పాలన ప్రజా ప్రణాళిక మండల సభ

కట్టంగూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త,

కట్టంగూరు మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఈనెల 16న ఉదయం 10 గంటలకు ప్రజా పాలన ప్రజా ప్రణాళిక మండల సభ నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు తెలిపారు. ఈ సభకు మండల స్థాయి అధికారులు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ 99 రోజుల ప్రణాళికా కార్యక్రమం జూన్ 12 వరకు కొనసాగుతుందని తెలిపారు.

## లక్ష్మమ్మకు నివాళులర్పించిన నాయకులు

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 10

నార్కెట్పల్లి మండలం బ్రాహ్మణవెల్లంల గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ పబ్బత్ రెడ్డి వెంకట్ రెడ్డి మాతృమూర్తి రెడ్డి లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

తుర్కపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని సర్పంచి బులి వీరన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గేదలు ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు ఇప్పించాలని కోరారు .గ్రామంలో 306 పశువులకు టీకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్లు రాఘవేంద్ర ,శంషాద్దీన్, బైఫ్ ప్రవీణ్, గోపాలమిత్ర వీరు , పంచాయతీ కార్యదర్శి నాగరాజు ,శ్రీశైలం, రైతులు పాల్గొన్నారు

## జాతీయ ఈ గవర్నెన్స్ అవార్డుకు ఎంపికైన లక్ష్మినరసింహస్వామి దేవస్థానం



యాదగిరిగుట్ట ఏప్రిల్ 10 (ప్రభాతవార్త )

భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం దానం చేసి జాతీయ అవార్డులలో భాగంగా ఈ సంవత్సరం ఆధ్యాత్మికత పర్యాటక కేంద్రంగా వి రాజిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఎంపికయింది. ఈ సందర్భంగా ఈ గవర్నెన్స్ ఢిల్లీ అధికారుల బృందం సభ్యులు గత రెండు రోజులుగా దేవస్థానం కార్యాలయంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఆన్లైన్ సేవలు,ఈ హుండీ, కంప్యూటరైసేషన్ సేవలు, క్రియాస్క్ మిషన్ సేవలను పరిశీలించడం జరిగిందని సభ్యులు తెలిపారు అంతేకాకుండా వాటి నిర్వహణ తీరు భవిష్యత్తులో పూర్తిస్థాయి డిజిటలైజేషన్ చేయడానికి ఏర్పాటు చేసిన అంశాలను వాటి పరిపాలన నిర్వహణ తీరును పరిశీలించడం జరిగిందని అన్నారు. ఈ నివేదిక ఆధారంగా యాదగిరిగుట్ట ఆలయాన్ని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్టు బృందం సభ్యులు తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్ ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ అధికారులు చేస్తున్న సేవలు పట్ల సంతృప్తిని వ్యక్తపరిచి ఈ నివేదికను రూపొందించామని సభ్యుల బృందం తెలిపారు.



## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్

తుర్కపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం నాగాయపల్లి గ్రామానికి చెందిన ధరావత్ వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన మృతదేహానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శుక్రవారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వెంకటేష్ చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు

తుర్కపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నాగాయపల్లి తండాకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు పెయింటర్ పని ముగించుకొని తన స్వగ్రామానికి వెళుతుండగా ప్రమాదవశాత్తు మరణించిన ధరావత్ వెంకటేష్ చిత్రపటానికి శుక్రవారం సిఐటియు శ్రీ పలుగుల మైసమ్మ తల్లి పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ ఆయన కుటుంబానికి సిఐటియు యూనియన్ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగం పెయింటర్స్ యూనియన్ నాయకులు ఆకుల రాజు, యేష బోయిన సత్యనారాయణ, మేడిపల్లి రాజు, పిడుగు శ్రీశైలం, సంతోష్ గౌడ్, బొట్ల శ్రీశైలం, పిడుగు భరత్, నక్కల కొండయ్య, చేర్యాల నర్సింలు, ఎండి యూనిస్, ఎస్.కె షరీఫ్ ,సిహెచ్ ఉప్పలయ్య, డి రాజేందర్, కనకరాజు , జహంగీర్ పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

తుర్కపల్లి ,ఏప్రిల్ 10 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో వర్షం వర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని సర్పంచి బులి వీరన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గేదలు ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు ఇప్పించాలని కోరారు .గ్రామంలో 306 పశువులకు టీకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్లు రాఘవేంద్ర ,శంషాద్దీన్, బైఫ్ ప్రవీణ్, గోపాలమిత్ర వీరు , పంచాయతీ కార్యదర్శి నాగరాజు ,శ్రీశైలం, రైతులు పాల్గొన్నారు

## శిక్షణలోని అంశాలు ఆచరిస్తే గుర్తింపు



రాజాపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

శిక్షణలోని అంశాలను ఆచరిస్తే గుర్తింపు గౌరవం మరింత పెరుగుతుందని ఎంపీ ఓ ఆవుల కిషన్ అన్నారు. శుక్రవారం రాజపేట మండల పరిషత్ కార్యాలయంలో 13 మంది వార్డు సభ్యులకు జనరల్ ఓరియంటేషన్ రెండవ బ్యాచ్ ఐదు రోజుల శిక్షణ ముగింపు సందర్భంగా వార్డు సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామ అభివృద్ధిలో, ఉత్తమ గ్రామపంచాయతీ ఎంపికలో వార్డు సభ్యుల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. మహాత్మా గాంధీ పేర్కొన్న గ్రామ స్వరాజ్యం వార్డు సభ్యుల చేతుల్లోనే ఉందన్నారు. ప్రజల ఆశలకు అనుగుణంగా వార్డు సభ్యులు విధులు బాధ్యతలు నిర్వర్తించాలని బలమైన పటిష్టమైన ఆదర్శవంతమైన గ్రామపంచాయతీ వ్యవస్థలో వార్డు సభ్యుల పాత్ర కీలకమన్నారు. ఐదు రోజుల శిక్షణ విజయవంతం లో టి ఓ టి లు జమ్లా నాయక్ మెండు సంతోష్ రెడ్డి, చక్రధర్, రేకులపల్లి భాస్కర్ రెడ్డిల పాత్ర అమోఘమని ప్రశంసించారు. ఎంపీ ఓ ఆవుల కిషన్ మాట్లాడుతూ పాలకవర్గంలో వార్డు సభ్యుల పాత్ర విశిష్టమైనదని గుర్తు చేశారు. అనంతరం తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా పంపిణీ అయిన ధ్రువీకరణ పత్రాన్ని వార్డు సభ్యులకు అందజేసి అభినందించారు.

## పాఠశాల విద్యార్థులకు అల్పాహారం అందజేత

తుర్కపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం నుండి 23 తారీకు వరకు అల్పాహారాన్ని అందజేస్తున్నట్లు సర్పంచ్ తునికి లక్ష్మీరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉదయం పూట ఏమీ తినకుండా పాఠశాలకు వస్తున్నారని అది గమనించి అల్పాహారాన్ని సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గజిటెడ్ హెచ్ఎం సత్యం ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

మహారాజశ్రీ మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్-మరియు-జిల్లా ప్రధాన న్యాయస్థానం,
పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు
ఎం.వి.ఒ.పి. నెం. 293/2025

బిట్వీన్ :
అప్పలభక్తుల లీల మరియు వగైరా ...పిటీషనర్స్
మరియు
పొద్దుకూరి సురేష్ రెడ్డి మరియు వగైరా ...రెస్పాండెంట్స్

పై నెంబరు ఎం.వి.ఒ.పి.లో 1వ ప్రతివాది అయిన పొద్దుకూరి సురేష్ రెడ్డి, తండ్రి: అశోకరెడ్డి, హిందూ, పురుషుడు, వృత్తి: డ్రైవరు, లారీ నెం. టిజి07టి7725, నివాసం: సాయిబాబా గుడి వద్ద, సూర్యారావుపేట, కోదాడ, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం అనువారికి కోర్టు సమన్లు అమలుకానందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ది. 05-05-2026వ తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరుకావలెను. లేనియెడల సదరు విషయమై మీకు పరోక్షంగా విచారించి తీర్మానం చేయుదు రని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

(చిక్కా భీమేశ్వరరావు)
స్థలం: ఏలూరు, న్యాయవాది, ఏలూరు,
తేది: 04.04.2026 ప.గో.జిల్లా, ఆంధ్రప్రదేశ్,
మొబైల్: నెం.9866275184.

# మండల పాస్టర్స్ ఫెలోషిప్ కార్యవర్గం ఎన్నిక

**నడిగూడెం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నడిగూడెంలో శుక్రవారం కోదాడనియోజకవర్గం, పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు బ్రదర్ రామారావు అధ్యక్షతన, కోర్ కమిటీ చైర్మన్ కాసర్ల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యములో నడిగూడెం మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్ ప్లేన్ కమిటీ చైర్మన్ డాక్టర్ యెసయ్య, రెవరెండ్ డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, కోర్ కమిటీ వర్కింగ్ చైర్మన్ వైస్ చైర్మన్ గుడిబండ యెసయ్య, కోర్ కమిటీ నెంబర్ బిషప్ ఏ జే శామ్యూల్ పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీకి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య ప్రసంగికులుగా మోతే మండల ఫెలోషిప్ అధ్యక్షులు లాజరస్



వర్తమానం అందించారు. గౌరవ అధ్యక్షులు పాస్టర్ బాలు అధ్యక్షులు పాస్టర్ గాబ్రియల్ ,వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ జ్ఞాన రత్నం , సెక్రెటరీ పాస్టర్ గోపీనాథ్ ,జాయింట్ సెక్రెటరీ పాస్టర్ జాన్ వెస్లీ ,ట్రెజరర్ పాస్టర్ తిమోతి , ఎగ్జిక్యూటివ్ నెంబర్ పాస్టర్ రామ్ పీటర్ ,ఎగ్జిక్యూటివ్ నెంబర్ పాస్టర్ జాన్ మార్క్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్ ప్లేన్ కమిటీ చైర్మన్ డాక్టర్ యెసయ్య, రెవరెండ్ డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, కోర్ కమిటీ వర్కింగ్ చైర్మన్ వైస్ చైర్మన్ గుడిబండ యెసయ్య, కోర్ కమిటీ నెంబర్ బిషప్ ఏ జే శామ్యూల్ పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు .అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీకి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య ప్రసంగికులుగా మోతే మండల ఫెలోషిప్ అధ్యక్షులు లాజరస్ వర్తమానం అందించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల అధ్యక్షులు పాస్టర్ రాజేష్, కోదాడ నియోజకవర్గ సెక్రటరీ ఎస్.కె కొర్నేలు బాబు ,కోదాడ టౌన్ అధ్యక్షులు పాస్టర్ సైమన్, నియోజకవర్గ ట్రెజరీ పాస్టర్ పాల్ చారి ,నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ ,నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ డేవిడ్ రాజు, నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు ఏసురత్నం, జాయింట్ సెక్రెటరీ దానియేలు నాయక్ ,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు అనంతరం దైవ సేవకులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

## మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**అనంతగిరి మార్చి 10 ప్రభాత వార్త:**

మండలంలోని అనంతగిరి, పాలవరం, త్రిపురవరం, అమీనాబాద్, కొత్త గోల్ తండా, శాంతి నగర్ గ్రామాల్లో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఎంపీఎం సౌజన్య తోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి, నాయకులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దళారుల మాటలకు మోసపోకుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని అన్నారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతు సమస్యలు పట్టించుకోకుండా కాలం గడిపారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ పాలన గుర్తుంచుకునే విధంగా ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం జరిగే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో రైతులు సస్యశ్యామలం అయ్యేవిధంగా ప్రతి పంటకు సాగునీరు అందించే విధంగా మంత్రి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కృషి చేయడం జరిగిందన్నారు. ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వంలోని న్యాయం జరిగిందని, ఇందిరమ్మ రాజ్యం కోసం ఎదురుచూసిన ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రభుత్వం కృతనిత్యంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, నాయకులు కొండపల్లి వాసు, బుర్ర పుల్లారెడ్డి, భానోతూ బాబు నాయక్, డేగ కొండయ్య, ముత్తినేని కోటేశ్వరరావు, వ్యవసాయ అధికారులు, కార్యదర్శులు వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

## గేదెల కొమ్ములకు రేడియం స్టిక్కర్లు

**మునగాల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :**

పశువుల తో వేసవి లో సంభవించే రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి వినూత్నంగా గేదెల కొమ్ములకు స్టిక్కర్ ఏర్పాటు చేసినట్లు వ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. వేసవిలో పశువుల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల నివారణకు స్థానికులతో కలిసి మునగాలలో గేదల కొమ్ములకు రెడ్ రేడియం స్టికర్స్ అంటించారు. పశువుల వల్ల రాత్రిళ్ళు అధికంగా రోడ్డు ప్రమాదాలు సంభవించి పశువులు, ప్రయాణికులు మృత్యువాత పడుతున్నారని వీటి నివారణకోసం ముందుకు వెళుతున్నామన్నారు. రైతులు వారి పశువులకు రేడియం స్టిక్కర్లు వేయించుకోవాలని రాత్రివేళ పశువులని వదలకూడదని తెలిపారు. గ్రామ ప్రజలకు రోడ్డు భద్రతానియ మాల పట్ల అవగాహన కల్పించారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ రోడ్లు దాట కూడదని, తప్పుడు మార్గంలో వ్యవసాయ పనులకు వెళ్లే వాహనాలను నడప కూడదని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎస్సై ప్రవీణ్ కుమార్ , కాసర్ల కోటేశ్వరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ



**నడిగూడెం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నడిగూడెంలో ఐదు రోజులుగా గ్రామపంచాయతీల వార్డు సభ్యులకు ఇస్తున్న శిక్షణ శుక్రవారం ముగిసింది. వివిధ అంశాలపై వార్డు సభ్యులకు శిక్షణ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధిలో పాలకవర్గాలు ప్రధాన భూమిక వహించాలని పంచాయతీరాజ్ చట్టంపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల అభివృద్ధికి వనరులను సమకూర్చుకోవాలని ప్రభుత్వ పరంగా వచ్చే ఆర్థిక వనరులను సక్రమంగా వినియోగించి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. వార్డు సభ్యుల సందేహాలను నివృత్తి చేశారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలోని వార్డు సభ్యులు శిక్షణకు హాజరై పంచాయతీ రాజ్ చట్టం పై అవగాహన పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



**ఎమునగాల, ఏప్రిల్ 10 ,ప్రభాతవార్త**

:వైద్య ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ తెలిపారు. మండల పరిధిలోని నర్సింహా పురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజులపాటు జరిగే కార్యక్రమంలో భాగంగా ప్రజా పాల న ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని కోరారు .ఉచితంగా బీపీ షుగర్ , ఇతర వ్యాధులను ముందస్తుగా గుర్తించేందుకు ఇలాంటి పరీక్షలు ఉపయోగపడతాయని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు అవసరమైన సదుపాయాలను సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లోవార్డ్ సభ్యులు పచ్చిపాల అశ్విని రేవూరి కళ్యాణి బాబు, కేసగాని కామేశ్వరి వెంకన్న, పంచాయతీ కార్యదర్శి పచ్చిపాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు




## కార్మికులకు అండ సీఐటీయూ జెండా..



**.. కోదాడ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న వివిధ రంగాల కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకటనారాయణ అన్నారు. శుక్రవారం పట్టణంలో కూరగాయల మార్కెట్ హమాలీ వర్కర్స్ యూనియన్ నూతన వేతన అగ్రిమెంట్ పై యాజమాన్యంతో కార్మికులు చర్చలు నిర్వహించారు. వివిధ రంగా ల్లో పనిచేస్తున్న సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు సిఐటియు అండగా ఉంటు అనునిత్యం వారి సమస్యల పరిష్కారం కోసం అనేకఉద్యమాలు నిర్వహిస్తుం దన్నారు. పట్టణంలో కూరగాయల మార్కెట్లో పనిచేస్తున్న హ మాలి కార్మికులు రెండు సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణ అగ్రిమెంటు నిర్వహించుకుంటారని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పనిచేస్తున్న మార్కెట్లో ఎగుమతి దిగుమతి రేట్లు పెంచుకుంటారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను సవరింపు చేస్తూ కార్పొరేట్ శక్తులకు పార్లమెంటులో అనుకూలంగా చట్ట సవరణ చేస్తూ కార్మికులపై అనేక భారాలు మోపుతున్నార న్నారు . దేశంలో, రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా యావత్ కార్మిక లోకం ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం చర్చల్లో పెరిగిన వేతనాల సవరణ పట్టికను యాజమాన్యానికి అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు, యాజమాన్యం షేక్ బాష్మియా, రామయ్య, గిరి, రమేష్, యూనియన్ అధ్యక్షులు బి శ్రీనివాస్, మేస్త్రి శారద రెడ్డి, సత్తిరెడ్డి, వెంకన్న, ఏసోబు, తిరపయ్య, వీరబాబు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత గీతపఠనంలో బంగారు పతకాలు

**నడిగూడెం, ఏప్రిల్ 10, ప్రభాత వార్త:**

మైసూర్ దత్తపీఠ ఆధ్వర్యంలో ఆన్లైన్ ద్వారా నిర్వహించిన భగవ ద్గీత కంఠస్థ పోటీలో మండల కేంద్రానికి చెందిన వందనపు శృతి, కోదాడకు చెందిన బొడ్ల మాధవి బంగారపుతకాలకు ఎంపికైనట్లు శుక్రవారం తెలిపారు. 700 శ్లోకాలు ఆన్లైన్ శిక్షణ ద్వారా కంఠస్థ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఇరువురు





ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారు. మే 10 వ తారీఖున మైసూర్ లో శ్రీ సచ్చిదానంద స్వామీజీ నుంచి బంగారు పథకాలు అందుకోనున్నారు. భగవద్గీత పఠనం లో బహుమతులు పొందిన ఇరువురిని బంధువులతోపాటు గ్రామస్తులు అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## బృందావన పురంలో బడిబాట

**నడిగూడెం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :**

మండలంలోని బృందావనపురం ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో బడిబాట నిర్వహించారు. బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కలిసి కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేయడంతో పాటు పుస్తకాలు, యూనిఫామ్, నోటు పుస్తకాలను ఉచితంగా అందజేస్తున్నట్లు మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు, విద్యార్థులకు వివరించారు. పాఠశాలల్లో పూర్తిస్థాయి సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరిత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

పెద్దవూర ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ తరి రాము అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బట్టు గూడెం శుక్రవారం బడిబాట కార్యక్రమంలో మండల విద్యాధికారి తరి రాము పాల్గొన్నారు. రెండు అడ్మిషన్లు రావడంతో సంతోషం వ్యక్తం చేశారు గ్రామంలో అందరూ తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలను విద్యార్థులకు ఇచ్చే సౌకర్యాలను వివరించినవని ముఖ్యంగా ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం, రాగిజావ ,యోగ కార్యక్రమాల శిక్షణ, ప్రభుత్వ ఉపకార వేతనాలు, టాలెంట్ టెస్టులు, అల్పాహారం, వారానికి మూడు కోడిగుడ్లు, ప్రతి పాఠశాలలో పారిశుధ్యానికి స్కావెంజర్లను నియమించడం ప్రతి స్కూల్ కు డ్యూయల్ డెస్క్ బెంచీలు



ప్రభుత్వం అందించడం మొదలగు అంశాల పట్ల గ్రామస్తులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మట్టా రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గీతా, ఉపాధ్యాయులు జహీదాబేగం అనురాధ, అంగన్వాడి టీచర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీలో వైద్య శిబిరం

నాగార్జునసాగర్, ప్రభాతవార్త ఏప్రిల్ 10

నాగార్జునసాగర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో పైలాన్ కాలనీలోని నిర్మల అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన వైద్య శిబిరంలో బస్తీ దవాఖాన డాక్టర్ హరీష్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం పరిధిలోని ప్రజలకు బీపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హరీష్ మాట్లాడుతూ 14 సంవత్సరంలో నిండి 15 సంవత్సరాలు పూర్తికాని



బాలికలు అందరికీ హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కమలమ్మ, హెల్త్ అసిస్టెంట్లు గంగా బాయి, లింగయ్య,తిరుమల చారి, అంగన్వాడీ టీచర్ నిర్మల తదితరులు పాల్గొన్నారు

## జిపిఓపై దాడిని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన

నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్10

మెదక్ జిల్లా తిమ్మాపూర్ లో విధుల్లో ఉన్న భూపాల్ పై జరిగిన దాడిని ఖండిస్తూ మండలంలోని నిడమనూర్ తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. జిపిఓపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షి ంచాలని, ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని వారి భద్రత కోసం కఠిన చట్టాలు తీసుకురావాలని జిపిఓ జిల్లా కన్వీనర్ సయ్యద్ నజీర్ తెలిపారు. ఈ



కార్యక్రమంలో డిటి మల్లికార్జున్, ఆర్ ఐలు ఈశ్వర్, ఆఫీజ్ సీనియర్ అసిస్టెంట్ మోహనకృష్ణ,రాజి రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ శశి కుమార్ రెడ్డి, జి పి ఓ లు పేలప్రోలు ప్రసాదు, పాతకోటి సైదులు, షేక్ బాషా, ఆంజనేయులు, దుర్గ గోవిందమ్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రాణ సంకటంగా మారిన విద్యుత్ తీగలు

ఇళ్లపై పొంచి ఉన్న పెను ప్రమాదం

నాగార్జునసాగర్ ప్రభాతవార్త

ఏప్రిల్ 10 నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోని 4వ వార్డు హాస్పటల్ వెనుక గేటు వద్ద ఉన్న ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ తీగలు స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఏ క్షణంలో ఏ ప్రమాదం బారిన పడతాయో అని నివాసితులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాల మధ్య సామాన్యుల ప్రాణాలు గాలిలో దీపాల్లా మారాయి. నందికొండ మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులలో ఇళ్లకు అతి సమీపంలో, కొన్నిచోట్ల కేవలం మూడు నాలుగు అడుగుల ఎత్తులో విద్యుత్ తీగలు వెళుతున్నాయి. గాలి వాన వచ్చినప్పుడు తీగలు ఒకదానికొకటి తగిలి నిప్పు రవ్వలు వస్తుండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో గోడలు తడిసినప్పుడు తేమ ద్వారా విద్యుత్ ప్రవాహం జరిగే అవకాశం ఉంటుందని, ఆడుకునే చిన్నపిల్లలు తెలియక ప్రమాదాల బారిన



పడే అవకాశం ఉంటుందని, గాలిపటాల దారాల వల్ల కూడా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని , ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, విద్యుత్ స్తంభాలకు తీగలకు నివాస గృహాలకు మధ్య దూరం ఉండే విధంగా విద్యుత్ లైన్ల ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. విద్యుత్ అధికారులు ప్రమాదం జరిగాక స్పందించడం కంటే, జరగకముందే అడ్డుకోవడం మిన్న అని స్థానికులు గుర్తు చేస్తున్నారు. తక్షణమే విద్యుత్ తీగలను నివాస ప్రాంతాలకు దూరంగా మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను, స్థానిక ప్రజాప్రతినిధులను స్థానికులు కోరుతున్నారు

## పూలే, అంబేడ్కర్ జన జాతరను జయప్రదం చేయండి

కెవిపిఎస్ హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 10:

ఈనెల 19న నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో నిర్వహించే పూలే అంబేడ్కర్ జన జాతరను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను పిలుపునిచ్చారు. శుక్రవారం హాలియాలోని సుందరయ్య భవన్లో జన జాతర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధన కోసం కెవిపిఎస్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కుల వివక్ష, అంటరానితనం నిర్మూలించి, మనుషులంతా సమానమనే భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. కులం, మతం ఆధారంగా సమాజాన్ని విభజించడం సరికాదని స్పష్టం చేశారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తవుతున్న నేటికి దళితులపైన హత్యలు, అత్యాచారాలు, సాంఘిక బహిష్కరణలు దాడులు కొనసాగుతున్నాయని, దళితవాడలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని,దళిత కాలనీలలో కనీస మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,రాష్ట్ర ప్రభుత్వం దళితులకు కేటాయించిన బడ్జెట్ ను దళితుల అభివృద్ధి కొరకు ఖర్చు పెట్టకుండా దళితులకు అవసరం లేనటువంటి రంగాలకు ఖర్చు పెడుతున్నారని అన్నారు. దళితుల సమగ్ర అభివృద్ధి కోసం కెవిపిఎస్ అనేక ఉద్యమాలు నిర్వహించిందని, జస్టిస్ పున్నయ్య కమిషన్, ఎస్సీ-ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు, స్మశానవాటికల భూముల కేటాయింపు వంటి అంశాలలో విజయాలు సాధించిందని తెలిపారు. పూలే-అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ఉదయం 11 గంటలకు ఆట-పాట-మాట కార్యక్రమాలతో జన జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దైద శ్రీను, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు కారంపూడి ధనమ్మ, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దొంతల నాగార్జున, దోరేపల్లి మల్లయ్య, మేకల వెంకన్న, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, కెవిపిఎస్ మండల అధ్యక్షులు కొమ్ము జీవన్, వర్షిత్, పొదిల వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# నాగార్జున సాగర్ వార్త

## ఈనెల 19న ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షలు

త్రిపురారం, ఏప్రిల్ 10. ప్రభాతవార్త:.

తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 2026 2027 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతితో పాటు 7 నుండి 10వ తరగతి వరకు ఖాళీ సీట్లను భర్తీ చేసేందుకు పరీక్షలు ఈనెల 19న కంప సాగర్ ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్షలు నిర్వహి ంచ నున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ మల్లి కంటి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ గతంలో సొసైటీ ఆధ్వర్యంలో ప్రవేశ పరీక్షల కొరకు విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 10 నుండి వెబ్ సైట్ లో హాల్ టికెట్లను డౌన్ లో డ్ చేసుకొని నిర్ణీత సమయంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాల న్నారు. ఆరవ తరగతి విద్యార్థులకు 10:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7 నుండి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నందున పరీక్షా కేంద్రానికి ఎగ్జామ్ ప్యాడ్, హాల్ టికెట్, బాల్ పెన్నులు, నీ టి సీసాతో సహ మాత్రమే హాజరు కావాలన్నారు. పరీక్షా కేంద్రంలోనికి ఇతర వస్తువులు అనుమతి లేనందున విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం

త్రిపురారం, ఏప్రిల్ 10. ప్రభాతవార్త:.

వార్డు సభ్యులు తమ విధులు బాధ్యతలను గుర్తించి పంచాయతీరాజ్ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ఈనెల 6 నుండి 10వరకు స్థానిక రైతు వేదికలో నిర్వహించిన వార్డు సభ్యుల రెండవ విడత శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా శిక్షకులు అక్కి నరసింహస్వామి,లింగం రాధిక లు మాట్లాడుతూ గ్రామాల సమగ్రాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర వారి విధులు బాధ్యతలపై సమగ్రంగా వివరించినట్లు తెలిపారు. శిక్షణలో తెలుసుకున్న పలు అంశాలను క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా ప్రజా భాగస్వామ్యంతో గ్రామ ప్రజల ఆకాంక్షల మేరకు గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సేవా దృక్పథంతో పని చేయాలన్నారు. పాలకమండలిలోని సభ్యులైన వార్డు మెంబర్లు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి గ్రామపంచాయతీ తీర్మానాలను నిధుల లభ్యతను బట్టి పారదర్శకంగా నిధులను వినియోగించి రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం శిక్షణ పొందిన వార్డు సభ్యులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు పేర్ల ఊర్మిళ, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, పంచాయతీ కార్యదర్శి కోడి రెక్క రాజేందర్ తదితరులున్నారు

## సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం



త్రిపురారం,ఏప్రిల్ 10. ప్రభాతవార్త:.

ప్రజా జీవితంతో ముడిపడి ఉన్న నాయకులు సేవా దృక్పథంతో సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఏఎస్ఐ నందిపాటి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం స్థానికంగా బారాస మాజీ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి పలు గ్రామాల నుండి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యార్థం వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జంగిలి శ్రీనివాస్ యాదవ్, దస్తగిరి, యాదయ్య, నగిరి వెంకన్న తదితరులు ఉన్నారు.

# జనాభా పెరుగుదలకు అనుగుణంగా తాగునీటి అవసరాలు తీర్చాలి

మునుగోడు ఏప్రిల్ 10 ప్రభాతవా ర్త

మునుగోడు నియోజకవర్గం లో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా గతంలో త్రాగునీటి కేటాయింపుల ప్రణాళికలు సరిగా లేవని అందుకే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డిమాండ్ కు తగ్గ సప్లై సరిపోవడంలేదని.. వీటిని అధిగమించడానికి సమగ్రమైన త్రాగునీటి ప్రణాళికలు రూపొందించుకోవాల్సి న అవసరం ఉందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. వేసవిలో తాగునీటి సమస్యలు దళిత కుండా ఉండడానికి తీసుకోవాల్సి న చర్యలపై క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులు నియోజకవర్గ నాయకులు చౌటుప్పల్ చండూరు మున్సిపాలిటీల అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రస్తుతం అవసరానికి కావలసిన త్రాగునీటి డిమాండ్ ఎంత ఉంది?సప్లై ఎంత చేస్తున్నారు? సప్లై లో లీకేజీల పరిస్థితి, పంపుల కెపాసిటీ ఎం?ఓవర్



హెడ్ ట్యాంకుల కెపాసిటీ ఎలా ఉంది అనే విషయాలకు సంబంధించి కూలంకషంగా చర్చించారు... నియోజకవర్గంలో మిషన్ భగీరథ నీటి కేటాయింపులు జరిపినప్పుడు పెరుగుతున్న జనాభా డిమాండ్ కు అనుగుణంగా కేటాయింపులు జరపకపోవడం వల్ల ప్రస్తుతం పెరిగిన జనాభా కు త్రాగునీరు సరిపోవడంలేదని దీనిని అధిగమించాల్సి న అవసరం ఉందన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లాంటి ప్రాంతాల్లో ప్రభుత్వం చూయించే జనాభా లెక్కల కంటే పదుల రెట్లు జనాభా పెరిగిపోయారని మిగతా పట్టణాలలో కూడా జనాభా ప్రస్తుతం పెరిగిన జనాభాతో పాటు భవిష్యత్తులో పెరగబోయే జనాభాకు అనుగుణంగా త్రాగునీటి అవసరాలు తీర్చే విధంగా మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఒక సమగ్రమైన త్రాగునీటి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 46.51 ఎంఎల్ డి త్రాగునీరు అవసరం ఉండగా ప్రస్తుతం 27.8 ఎమ్మెల్డీల మీరు మాత్రమే వస్తుందని అధికారులు విన్నవించారు. ఈ గ్యాప్ ను పూడ్చుడానికి ఎక్కువ మొత్తంలో త్రాగునీరు వచ్చేలా చేయడానికి కావాల్సి న బల్క్ సప్లై, మోటార్ల కెపాసిటీ పెంపుదల, ఇంట్రా నెట్వర్క్ కెపాసిటీ పెంపు, ఓవర్ హెడ్ ట్యాంకుల పెంపు, డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ కెపాసిటీ పెంపు అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.. ఈ సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ జిల్లా ఉన్నతాధికారులతో పాటు ఆయా మండలాల ఇంజనీర్లు, చౌటుప్పల్, చండూరు, మున్సిపాలిటీల కమిషనర్లు చైర్మన్లు మునుగోడు నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.






బోరుబావి ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి

మునుగోడు ఏప్రిల్ 10 ప్రభాతవా

వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మునుగోడు పట్టణ పరిధిలోని లక్ష్మీదేవి గూడెం కాలనీలో ఆయన బోరుబావి ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా గతంలో త్రాగునీటి కేటాయింపుల ప్రణాళిక సరైన విధానంలో లేనందున నీటి కొరత ఏర్పడిందని అన్నారు. ప్రస్తుతం నీటి కొరతను అధిగమించడానికి సమగ్రమైన త్రాగునీటి ప్రణాళికలు రూపొందించుకోవాల్సి న అవసరం ఉందని మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశామన్నారు. అవసరానికి కావలసిన త్రాగునీటి డిమాండ్ , సప్లై , లీకేజీల పరిస్థితి, పంపుల కెపాసిటీ, ఓవర్ హెడ్ ట్యాంకుల కెపాసిటీ ఇలా అన్ని విషయాలపై కులంకుశంగా చర్చించామన్నారు. ఏదేమైనా మునుగోడుకు త్రాగునీటి కొరత లేకుండా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి, గ్రామపంచాయతీ పాలకవర్గం, అధికారులు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో టాయిలెట్ల నిర్మాణం పూర్తి

చింతపల్లి, ఏప్రిల్10, ప్రభాతవార్త:



కుర్మపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో టాయిలెట్ల నిర్మాణం పూర్తం ఐందని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పద్మాచారి తెలిపారుమండల విద్యాశాఖ అధికారి అంజయ్య, సర్పంచ్ కట్ట మహేష్‌లు పాల్గొన్నారు. పాఠశాలలో నూతనంగా నిర్మించిన టాయిలెట్లను పరిశీలించారు. మౌలిక సదుపాయాల ఏర్పాటుపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం నిర్మించిన ఈ టాయిలెట్లు ఎంతో ఉపయోగపడతాయని విద్యార్థిని, విద్యార్థులు పాఠశాలలో ఇబ్బందులు పడకుండా ఉంటుందన్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని టాయిలెట్ల నిర్మాణం పూర్తి చేయడంలో సహకరించిన సర్పంచ్ కట్ట మహేష్‌నుపాఠశాల సిబ్బంది కృషిని పలువురు అభినందించారు. .ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికి, మౌలిక సదుపాయాలను కల్పించడంపట్ల గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు పద్మాచారి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మారెడ్డి నారాయణరెడ్డి, పాల్గొన్నారు.

## నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

రాజాపేట ఏప్రిల్ 10 ప్రభాతవా

జాల గ్రామానికి తాగునీటి సమస్య తీర్చేందుకు మోటారు పైపులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అందజేయగా సర్పంచ్ గంధమల్ల నవనీత నర్సింలు, ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. గ్రామంలో నీటి సమస్యను విన్నవించుకున్న వెంటనే మోటారు పైపులు అందజేసినట్లు నీటి సమస్యను తీర్చినట్లు చెప్పారు. ప్రజల పక్షాన కృతజ్ఞతలు చెప్పారు. సర్పంచ్ గంధమల నవనీత నరసింహులు, ఉప సర్పంచ్ కొల్లూరు లావణ్య కరుణాకర్, కొండ ముత్యంరెడ్డి, పారుపల్లి సత్తిరెడ్డి, గుంటి రామచంద్రారెడ్డి, గుంటి భీశ్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

కట్టంగూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త,

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఇన్చార్జి ఎంపీడీవో చలపతి పిహెచ్సి వైద్యాధికారిని డాక్టర్ బి శ్వేత లు అన్నారు. పిహెచ్.సి ఆధ్వర్యంలో ఆయుష్ శాఖ సహకారంతో శుక్రవారం యోగ నిర్వహించారు. ఇన్చార్జి ఎంపీడీవో చింతమల్ల చలపతి, డాక్టర్ బి శ్వేత లు మాట్లాడుతూ యోగాను జీవితంలో భాగం చేసుకుంటే ప్రతి ఒక్కరికి ఆరోగ్యవంతమైన జీవితం సొంతం అవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజుకు 30 నిమిషాల పాటు యోగా చేయడం ద్వారా శరీరానికి శక్తితో పాటు మనసుకు ప్రశాంతత లభిస్తాయని సూచించారు. విద్యార్థులు ప్రతి నిత్యం యోగా చేయడం ద్వారా ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. పెద్ద వారిలో మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులను నియంత్రించడంలో యోగా సహాయపడుతుందన్నారు. శ్వాసకోశ వ్యవస్థ చేయడమే కాకుండా నిద్రలేమి, ఆందోళన వచ్చిన సమస్యలు తగ్గుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ స్వరూపారని వైద్యాధికారిని జమున యునాని డాక్టర్ నసీమా సుల్తానా, నరసింహారావు, డి పి ఎం ఓ సిహెచ్ కిషన్ కుమార్, సూపర్వైజర్లు అలివేలుమంగ, రాజమ్మ, ముక్కాముల శేఖర్, అంతటి శ్రీను పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల న్యాయమైన కోరికలను అమలు చేయాలి



కొండమల్లేపల్లి, ఏప్రిల్10, ప్రభాతవార్త:

విద్యుత్ శాఖలోని ఆర్టిజన్ ఉద్యోగులకు ఏపిఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కొండమల్లెపల్లి పట్టణంలో విద్యుత్ డిఈ కార్యాలయం వద్ద నిర్వహించిన విద్యుత్‌శాఖ ఆర్టిజన్ ఉద్యోగుల సమ్మెలో రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 వేతన సవరణ అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపడుతూ విద్యుత్ శాఖలోని ఆర్టిజన్ ఉద్యోగుల న్యాయమైన కోరికలను అమలు చేయాలి ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, సర్పంచులు జబ్బు యాదయ్య, రమావత్ దీప్లానాయక్, సిఐయు జిల్లా కార్యదర్శి నల్ల వెంకటయ్య, సహాయ కార్యదర్శి యాదగిరి, సిఐటియు సీనియర్ నాయకులు, విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జిఎల్ఆర్ఎస్ వాటర్ ట్యాంకు కూల్చివేత

కొండమల్లేపల్లి, ఏప్రిల్10, ప్రభాతవార్త:

మండలంలోని పాత్లవత్ తండా గ్రామంలో జిఎల్ఆర్ఎస్ వాటర్ ట్యాంకును అదే గ్రామానికి చెందిన పాత్లవత్ శారద, ఆమె భర్త భాషా ఎటువంటి అనుమతులు లేకుండా జెసిబిద్వారా కూల్చివేశారని పాత్లవత్ తండా గ్రామ సెక్రటరీ జాగటి ముత్యం ఆరోపించారు. శుక్రవారం ఇట్టి విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అజ్మీర రమేష్ తెలిపారు.

## బైక్ అపహరణ

కొండమల్లేపల్లి, ఏప్రిల్10, ప్రభాతవార్త:

మండలంలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన షేక్ మగ్బూల్ అనే వ్యక్తికి చెందిన బైక్ అపహరణకు గురైంది. గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన షేక్ మగ్బూల్ కొండమల్లేపల్లిలోని క్రాంతి మొబైల్ షాపులో పని చేస్తున్నాడు. తన యూనికాన్ బైక్‌ను షాపుముందు పార్క్ చేసి హైద్రాబాద్‌లో ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి వచ్చి చూడగా తన బైక్ కనిపించలేదని, గుర్తు తెలియని వ్యక్తులు దానిని దొంగిలించారని శుక్రవారం ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అజ్మీర రమేష్ తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చండూరు రూరల్, ఏప్రిల్10, ప్రభాతవార్త:

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండలంలో గల గుండ్రపల్లి కాంగ్రెస్ నాయకులు లబ్దిదారులకు శుక్రవారం పంపిణి చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ కాసాల జనార్దన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులుతో కలిసి లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అదేవిధంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వచ్చిన ఉచిత కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పాండురంగారెడ్డి, వార్డు సభ్యులు తిరుమణి శ్రీనివాస్, మహేశ్వరం ఆంజనేయులు, ముచ్చపోతుల విఘ్నేశ్వరి చరణ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు వందనపు నరేందర్, భూతరాజు జంగయ్య, భూతరాజు నాగులు, రేఖల శ్రీను, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## మూడు నెలల రేషన్ బియ్యంను సద్వినియోగపరచుకోవాలి

మర్రిగూడ, ఏప్రిల్10, ప్రభాతవార్త:

ఏప్రిల్ నుండి జూన్ వరకు మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ప్రజలం దరూ సద్వినియోగ పరచుకోవాలని బీజేపీ ఓబీసీ జిల్లా నాయకులు నారోజు కుమారస్వామి తెలిపారు వేసవి లో ఎండలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒకేసారి మూడు నెలల బియ్యాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. 12 రూపాయలకే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకం, గ్రామీణ ప్రాంతాల ప్రజల అభ్యున్నతి కోసం 60 పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేంద్రప్రభుత్వానికే దక్కుతుందని అభిప్రాయపడ్డారు. ఈ పథకాలను ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

## శాలిగౌరారం-బైరవునిబండ-అమ్మనబోలు రహదారికి రూ.45.60 కోట్లు మంజూరు

ుశాలిగౌరారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :



శాలిగౌరారం మండల కేంద్రం నుండి బైరవునిబండ గ్రామం మీదుగా అమ్మనబోలు వరకు బీటీ రహదారి అభివృద్ధికి రూ.45.60 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈనేపథ్యంలో హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్ క్యాంపు కార్యాలయంలో రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు దండ అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రహదారి అభివృద్ధితో ఈప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, అభివృద్ధికి దోహదం అవుతుందని పేర్కొన్నారు.

## యాదగిరి స్మారక స్థూపావిష్కరణ సభ



నార్కెట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 10

ఈ నెల 12న సిపిఐ(ఎం) నార్కెట్‌పల్లి మండల కమిటీ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ  కల్లూరి యాదగిరి స్మారక స్థూపావిష్కరణకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ న యాదగిరి గీత కార్మిక కుటుంబంలో జన్మించిన ఆయన విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు కనబరిచారు. పేదల సమస్యలు చూసి సిపిఐ(ఎం) పార్టీలో చేరి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించారు. 1995-2000 మధ్య ఎంపీటీసీగా పనిచేసి ప్రజల మన్ననలు పొందారు. దేవాదాయ, సీలింగ్, పోరంబోకు భూములను పేదలకు పంచాలని పాదయాత్రలు చేసి అనేక ఉద్యమాలు నడిపించారు. 2006-2011 మధ్య సర్పంచిగా సేవలందిస్తూ ఎల్లారెడ్డిగూడెం, శేరుబావిగూడెం, దాసరిగూడెం గ్రామాల అభివృద్ధికి కృషి చేశారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయడంలో ముందుండి పోరాడారు. 2019-2024 కాలంలో రెండోసారి ఎంపీటీసీగా గెలిచి నార్కెట్‌పల్లి వైస్ ఎంపీపీగా ఎన్నికై ప్రజలకు సేవ చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొంటూ, ఈ నెల 12న జరిగే స్థూపావిష్కరణ సభకు పార్టీలకతీతంగా ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, సీనియర్ నాయకులు ఎస్.ఆర్. వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు చెరుకు పెద్దులు, కుమ్మరి శంకర్, కొప్పు శ్రవణ్, దండు రవి, ఆమనగంటి ఐలయ్య, బొల్లెద్దు సైదులు, సోమనబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి సెంటర్లలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలి

కట్టంగూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త,

భువనగిరి పార్లమెంటు పరిధిలో ఐకెపి సెంటర్ల పేరుతో జరుగుతున్న అక్రమాలను తక్షణమే అరికట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ నాయకుడు కత్తుల కాన్షీరామ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఐకెపి కేంద్రాలను పరిశీలించి మాట్లాడుతూ ప్రైవేట్ ఐకెపి సెంటర్లు, (హమాలి కాంట్రాక్టర్) వ్యవస్థ కలిసి రైతులను బహిరంగంగా దోచుకుంటున్నాయని తెలిపారు. ప్రభుత్వము ప్రకటించిన మద్దతు ధరలు (ఏ గ్రేడ్ ..2389, బి గ్రేడ్ ..2369) రైతుకు ఏమాత్రం న్యాయం చేయడం లేదని తెలిపారు. ఒక బస్తా 40 కిలోలు ఉండాల్సి ఉండగా, ఒడ్డు పేరుతో 800 గ్రాములు అదనంగా తీసుకోవడం, మొత్తంగా 40 కిలోల 850 గ్రాములు తూకం వేయడం పూర్తిగా రైతులపై దోపిడీ అని అన్నారు. అదే విధంగా, ఐకెపి సెంటర్ల వద్ద రైతులకు కనీస సౌకర్యాలు కూడా లేవని విమర్శించారు. టెంట్ సదుపాయం లేకపోవడం, తాగునీటి కొరత, సరిపడా బస్తాలు లేకపోవడం, హమాలీలు అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అక్కడ ఉన్న అధికారుల వద్ద సరైన రికార్డులు కూడా నిర్వహించకపోవడం ఆందోళన కరమన్నారు. ఖరీఫ్, రబి పంటల ఖర్చులు పెరిగినా రైతుకు సరైన ధర లభించడం లేదని, ఇది రైతును అప్పుల్లోకి నెట్టే పరిస్థితి అని కత్తుల కాన్షీరామ్ ఆవేదన వ్యక్తం చేశారు.

## చిన్నకాపర్తి కొనుగోలు కేంద్రానికి రహదారి సమస్య పరిష్కారం



చిట్యాల రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

:చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి వెళ్లే రహదారి సమస్యకు పరిష్కారం లభించింది. దీంతో లారీలు, ట్రాక్టర్ల రాకపోకలు సులభతరం కావడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో సమస్య పరిష్కారానికి గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ ప్రత్యేక చొరవతో కొనుగోలు కేంద్రం సమీపంలో భూమి కలిగిన రైతు ముక్కామల్ల యాదయ్యతో మాట్లాడి తన భూమి గుండా రహదారి సౌకర్యం కల్పించేందుకు ముందుకు రావడానికి కృషి చేశారు. ఈమేరకు శుక్రవారం రహదారి ఏర్పాటులో భాగంగా అడ్డుగా ఉన్న తాటి చెట్లు, ముళ్లపొదలను జేసీబీ సహాయంతో తొలగించారు. ఈపనులను సర్పంచ్, రైతు స్వయంగా పర్యవేక్షించారు. రహదారి సమస్య తొలగిపోవడంతో ధాన్యం రవాణా వేగవంతం అవుతుందని, రైతులకు సమయం ఆదా అవుతుందని గ్రామస్థులు పేర్కొన్నారు. సహకరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశంతో పాటు సర్పంచ్ సుందరయ్య, రైతు యాదయ్యకు రైతులు  కృతజ్ఞతలు తెలిపారు.

## పూలే జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర కోకన్వీనర్‌గా మిద్దెల

చిట్యాల రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 11న అధికారికంగా నిర్వహించనున్న మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాల రాష్ట్ర కమిటీ కోకన్వీనర్‌గా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన మిద్దెల మల్లేశం గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక మెమో ప్రకారం, 2026 సంవత్సరానికి పూలే జయంతి వేడుకలను రాష్ట్ర స్థాయిలో సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు. సామాజిక సేవా రంగంలో చురుకైన పాత్ర పోషిస్తున్న మల్లేశం గౌడ్ ఈ బాధ్యతకు ఎంపిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా వెనుకబడిన వర్గాల రాజకీయ, ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నందుకు గానూ ఈ గౌరవం దక్కిందని పేర్కొన్నారు. అలాగే తన నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, చైర్మన్ హనుమంతరావు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించనున్న జ్యోతిరావు పూలే జయంతి వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మల్లేశం గౌడ్ నియామకం పట్ల గ్రామస్తులు, నాయకులు, అభిమానులు అభినందనలు తెలిపారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

చిట్యాల రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :

ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రగాని నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బొలుగూరి రవి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి చెల్లా వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకుడు మర్రి రమేష్ లు శుక్రవారం హైదరాబాద్‌లో పంచాయతీరాజ్ కమిషనర్ దివ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా  ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు, క్షేత్రస్థాయిలో కూలీల హాజరు విధానం, మొబైల్ సౌకర్యం కల్పించడంలో ఎదురవుతున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న విధంగా తెలంగాణలో కూడా ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు అమలు చేయాలని వారు కోరారు. దీనిపై స్పందించిన కమిషనర్ సంబంధిత మంత్రితో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, అవసరమైన జీఓ జారీ చేసేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.




## ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి రూ. లక్ష విరాళం

చిట్యాల రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి సహిత శ్రీదుర్గామల్లేశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రూ.1 లక్ష విరాళం ప్రకటించారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ శ్యాంసుందర్ ఆలయ కమిటీ సభ్యులతో కలసి శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యేను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో నూతనంగా ఆలయ నిర్మాణం విషయాన్ని ఆయనకు వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే, తమ వంతు సహకారంగా రూ.1 లక్ష విరాళం అందజేయనున్నట్లు ప్రకటించారు. ఆలయ నిర్మాణానికి ముందుకొచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఈనెల 18 నుండి 20వ తేదీ వరకు జరిగే విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నోష్ ల్యాబ్స్ అనుమతులు రద్దు చేయాలి

చిట్యాల రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పరిధిలోని నోష్ ల్యాబ్స్ ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం పరిశ్రమలోని బ్లాక్ 2లో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న కార్మికులకు ప్రభుత్వం, పరిశ్రమ యాజమాన్యం మెరుగైన వైద్య సేవలు అందించి కాపాడాలని కోరారు. ఫార్మా పరిశ్రమల వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుండగా, పర్యావరణానికి కూడా నష్టం వాటిల్లుతోందని, కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పరిశ్రమ అనుమతులను రద్దు చేసి మూసివేయాలని డిమాండ్ చేశారు. కంపెనీలలో కార్మికుల భద్రత కోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. గతంలోనూ ఈ పరిశ్రమలో ప్రమాదాలు జరిగినప్పటికీ అధికారులు తగిన చర్యలు తీసుకోలేదని, కార్మికులకు సరైన భరోసా కల్పించలేదని విమర్శించారు. అలాగే గత ప్రమాదాల్లో గాయపడిన కార్మికుల పరిస్థితిపై సమగ్ర విచారణ జరిపించాలని, ఇతర రాష్ట్రాలతో పాటు స్థానిక కార్మికుల స్థితిగతులను అధ్యయనం చేయాలని కోరారు. ఈఘటనపై వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం జిల్లా కలెక్టర్‌తో కలిసి కంపెనీని సందర్శించడం అభినందనీయమని, గాయపడిన కార్మికులను అన్ని విధాల ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని  పేర్కొన్నారు.



# సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు

**. తస్మాత్ జాగ్రత్త గుడిపల్లి ఎస్ఐ డి.నరసింహులు**

పెద్ద అడిశర్లపల్లి,10 ఏప్రిల్ ప్రభాతవార్త

:సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చని ఆశ పెడుతూ నిలువున ముంచే గొలుసు కట్టు మోసాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని గుడిపల్లి ఎస్సై డి. నరసింహులు సూచించారు. శుక్రవారం నాడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు కొత్త విధానాల్లో మెసాలు చేస్తున్నారని, అటువంటి వారితో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రస్తుతం అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడం జరుగుతుందని, అధిక లాభాల కోసం ఆశపడి, ఎవరు కూడా డబ్బులు ఇవ్వవద్దు,ఆన్లైన్లో పెట్టుబడులు పెట్ట వద్దన్నారు,



ఎవరైనా కొత్త వ్యక్తులు క్యూఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మకండి అది సైబర్ మోసం అని గ్రహించాలని అన్నారు,ఎవరైనా ఇలాంటి మల్టీ లెవెల్ మార్కెటింగ్ బిజినెస్‌లు చేస్తుంటే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కి లేదా 100 ఫిర్యాదు చేయాలని సూచించారు

# ఆయుర్వేద, యునాని, హోమియోపతి పై ప్రజల్లో అవగాహన కల్పించాలి

నల్లగొండ, ఏప్రిల్ 10,ప్రభాతవార్త

:ప్రజలు సహజ వైద్య విధానాల వైపు మళ్లేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను సూచించారుప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం అయన ప్రభుత్వ కేంద్ర ఆసుపత్రి లో నిర్వహించిన హోమియోపతి డే సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద, యునాని, హోమియోపతి విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. హోమియోపతి పితామహుడు డాక్టర్ సామ్యూల్ హానీమన్ చిత్రపటానికి పూలవ ాల అర్పించి నివాళులు ఘటించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. హోమియోపతి నర్సింగ్ విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, బయట తినుబండారాలను తగ్గించి, శుభ్రమైన మరియు పోషకాహారం, తాజా పండ్లు తీసుకోవాలని సూచించారు.నర్సింగ్ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే ఇతరులకు సేవ చేయగలుగుతారని , వైద్య వృత్తిలో ఉన్నవారు ఆరోగ్యంగా ఉండటం అత్యంత అవసరమని తెలిపారు.అలాగే గతంలో క్యాన్సర్, ప్లేగు వంటి వ్యాధులకు సరైన చికిత్సలు లేక ప్రజలు ప్రాణాలు



కోల్పోయేవారని, ప్రస్తుతం వైద్య రంగంలో ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు. అయితే సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య విధానాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు.. విద్యార్థులు నిత్యం వ్యాయామం, యోగా, జిమ్ వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు.కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించి, వైద్య శిబిరం ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వో వేణుగోపాల్ రెడ్డి, యునాని వైద్య అధికారి డాక్టర్ ముబీన్ పర్వీన్, ప్రోగ్రాం ఇన్చార్జ్ సుహాసిని,డిప్యూటీ సూపరింటెండెంట్ గణేష్ ,తదితరులు, హాజరయ్యారు

# రైతులు దళారుల నమ్మి మోసపోవద్దు

**.. పిఎసిఎస్ ఆధ్వర్యంలో అంగడిపేట, పీఏ పల్లి,గుడిపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

పెద్ద అడిశర్లపల్లి,10 ఏప్రిల్ ప్రభాతవార్త:

రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ప్రతి గ్రామంలో రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు, శుక్రవారం నాడు పీఏ పల్లి, గుడిపల్లి మండలం లోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో అంగడిపేట పీఏ పల్లి గుడిపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన సన్న వడ్లకు 500 బోనస్ ప్రభుత్వం రైతులందరికీ అందించి అండగా నిలుస్తుంది అన్నారు,ఇప్పటికే ఎకరం భూమి ఉన్నటువంటి రైతులందరికీ రైతు భరోసా కింద ప్రతి రైతుకు 6000 రూపాయలు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు, మిగిలిన రైతులందరికీ కూడా త్వరలోనే అందిస్తామని ఆయన తెలిపారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు, ప్రభుత్వం రైతులకు అందిస్తున్న గిట్టుబాటు ధరను



రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో ఉమ్మడి పీఏపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య, ప్రజా ప్రతినిధులు,నిర్మటి సతీష్ రెడ్డి, కుక్కల గోవర్ధన్ రెడ్డి, డాక్టర్ పాల్వాయి వెంకటరెడ్డి, ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్,కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఇటుకల జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతం సైదులు, శీలం శేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచులు కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రామావత్ చిరంజీవి, వంగాల శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మద్దిమడుగు ప్రభాకర్, ఎంపీడీవోలు ఎల్ చంద్రమోళి, అండాలు, తాసిల్దారులు జయశ్రీ, మధువాసిని, పంచాయతీ కార్యదర్శిలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాలు

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

నల్గొండ టౌన్ ఏప్రిల్ 10, ప్రభాత వార్త:

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా"ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత ప్రత్యేక వారోత్సవ కార్యక్రమాలు ఈ నెల 13 042026 నుండి 18042026 వరకు వారం రోజులపాటు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.ఈ కార్యక్రమాల అమలుపై జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా ఎస్పీ, రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల అమలు మరియు ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపు లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, డ్రైవర్ సంఘాలు మరియు స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు.వారం రోజులపాటు గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం, ప్రమాదాలకు కారణమయ్యే రోడ్ల సమస్యలు మరియు బ్లైండ్ స్పాట్స్ గుర్తించడం, జీబ్రా క్రాసింగ్‌లు మరియు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టనున్నారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రచారం నిర్వహించడం జరుగుతుంది.అదేవిధంగా ఆటో, బస్, టాక్సీ మరియు స్కూల్ బస్ డ్రైవర్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం, డ్రైవర్లకు కంటి చూపు పరీక్షలు, డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహన పత్రాల తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల సమయంలో అత్యవసర స్పందనపై గోల్డెన్ అవర్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, పోలీస్ సిబ్బంది, అంబులెన్స్ డ్రైవర్లు మరియు వాలంటీర్లకు ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఈ "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత వారోత్సవ కార్యక్రమాల్లో జిల్లా ప్రజలు, విద్యార్థులు, డ్రైవర్లు మరియు స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొని రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.



# వేసవిలో నీటి సమస్య లేకుండా చూసుకోవాలి

పెద్ద అడిశర్లపల్లి,10 ఏప్రిల్ ప్రభాతవార్త:



అధికారులు ప్రజా ప్రతినిధులు, సమన్వయంతో పని చేసి వేసవి కాలంలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరవేసి గ్రామాల అభివృద్ధి కోసం తోడ్పడాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు, శుక్రవారం నాడు ఉమ్మడి పీఏ పల్లి గుడిపల్లి మండలాల్లో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం శాఖల వారీగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో త్రాగునీటి సమస్య తలపించకుండా జాగ్రత్తగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు,రానున్న రెండు మాసాలలో అత్యంత కీలకమని ఇప్పటినుండి అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు, వేసవిలో ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా చేయాలన్నారు, గ్రామాలలో నెలకొన్న త్రాగునీటి పైపులైన్లు, మిషన్ భగీరథ పైప్ లైన్ లో సమస్యలను వెంటనే పరిష్కరించుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు సరఫరా చేయాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు ఎల్ చంద్రమోళి, అండాలు ,తాసిల్దార్ లు జయశ్రీ, మధువాసిని,ఎంఈఓ వెంకటయ్య, సముద్రాల శ్రీనివాస్, మండల స్థాయి అధికారులు,అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బయోమెట్రిక్ ముఖ విధానంతో ఇబ్బందులు పడుతున్న ఉపాధి హామీ కూలీలు

**.అధికారులునీడ కోసం గొడుగును ఏర్పాటు చేసి కూలీలకు హాజరు పంపుతున్న మేట్లు,సిబ్బంది**



పెద్ద అడిశర్లపల్లి, 10 ఏప్రిల్ ప్రభాతవార్త:

ఉపాధి హామీ పథకంలో బయోమెట్రిక్ ముఖ గుర్తింపు విధానం వల్ల ఉపాధి హామీ (విళినిబిళీ) కూలీలు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం నాడు పీఏ పల్లి మండలంలోని ఉపాధి హామీ సిబ్బంది కూలీలకు హాజరు తీయడానికి గొడుగు క్రింద నిలబెట్టి హాజరు తీసుకుంటున్న ఉపాధి మేట్లు, సిబ్బంది, కొంతమంది కూలీలకు బయోమెట్రిక్ కాకపోవడంతో పని ప్రదేశంలోనే సిబ్బందితో తగాతులకు దిగుతున్నారు, కూలీలు పని ప్రదేశంలో పనిచేయడం కన్నా హాజరు కోసమే ఎక్కువ సమయం పని ప్రదేశంలో వేచి ఉండవలసి వస్తుందని కూలీలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, పని ప్రదేశాల్లో కూలీల బయోమెట్రిక్ పడకపోవడం,సర్వర్ నెమ్మదించడం,ఎండల వలన పని ప్రదేశాల్లో సాంకేతిక సమస్యలు రావడం వంటి సమస్యల కారణంగా హాజరు నమోదు కాక ఉపాధి కూలీలు, సిబ్బంది చాలా ఇబ్బందులు పడుతున్నారు .!!ఉదయం, సాయంత్రం హాజరు కోసం కూలీలు గంటల తరబడి పని ప్రదేశాల్లో వేచి ఉండాల్సి వస్తోందని కూలీలు ఆందోళన చెందుతున్నారు,ఇందుమూలంగా గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలు ఉపాధి పనులకు పోవడానికి నిరాకరిస్తున్నారు,ఈ సమస్యల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని కూలీలు అధికారులను వేడుకుంటున్నారు. సర్వర్ కారణంగా నిమిషాల కొద్ది !!ఫోన్ వైపు చాలాసేపు చూసి కళ్లు తిరుగుతున్నాయి.. కాళ్లు గుంజుతున్నాయని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఉపాధి కూలీలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కూలీలు ఉన్నత అధికారులను వేడుకుంటున్నాడు,

# మార్కెట్ కూల్చివేసిన ప్రహరీ గోడను నిర్మాణం చేయాలి

**వలిగొండ ఏప్రిల్ 10 తర్వాత వార్త :**

వలిగొండ వ్యవసాయ మార్కెట్ ప్రహరీ గోడను గత సంవత్సరం రోడ్డు నిర్మాణం కోసం కూల్చివేసిన ప్రహరీ గోడను నిర్మించకుండా నిరక్ష ్యంగా చేస్తున్న అధికారుల, ప్రజాప్రతినిధుల వైఖరి వెంటనే వీడాలని,నూతన గోడ నిర్మాణం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు.శుక్రవారం వలిగొండ వ్యవసాయ మార్కెట్లో కూలిపోయిన ప్రహరి గోడను పరిశీలించి మార్కెట్ కార్యాలయం ముందు సిపియం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం రోడ్డు నిర్మాణం కొరకు ప్రహరి గోడను కూల్చివేశారని ఆ సమయంలోనే మార్కెట్లో ధాన్యం పోసిన రైతులకు చెందిన ధాన్యం అకాల వర్షం కారణంగా పక్కనుండి ప్రవహిస్తున్న భీమ లింగం కాల్వలోకి ధాన్యం కొట్టుకుపోయి వందలాది బస్తాల ధాన్యం నష్టం జరిగిందని, అయినప్పటికీ ప్రభుత్వం కానీ, మార్కెట్ అధికారులు గాని కనీసం రైతులను ఆదుకున్న పరిస్థితులు కూడా లేవని గోడ కూల్చివేసి సంవత్సరం గడుస్తున్న నేటికీ గోడను నిర్మాణం చేయలేకపోయారని, తిరిగి మళ్లీ రైతులు మార్కెట్లో ధాన్యం పోస్తున్నారని మళ్లీ అకాల వర్షాలు వచ్చినప్పుడు రైతులు నష్టపోయే ప్రమాదం ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే అధికారులు, ప్రజా ప్రతినిధులు నిరక్ష ్యంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా



వెంటనే స్పందించి కూల్చివేసిన గోడను వెంటనే నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,కూర శ్రీనివాస్,మెరుగు వెంకటేశం, కందడి సత్తిరెడ్డి,మండల కమిటీ సభ్యులు కలుకూరి రామచందర్,కర్ణకంటి యాదయ్య,కవిడే సురేష్,దుబ్బ లింగం,బూడిద మనమ్మ, నాయకులు కొండూరు సత్తయ్య,శీలం ఇందిర, రాధారపు మల్లేశం, చేగురి నగేష్,గూడూరు బుచ్చిరెడ్డి,గంగాపురం వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి చేయూతనివ్వండి

**అడ్డగూడూరు, ఏప్రిల్ 10 (ప్రభాత వార్త):**

భారత గడ్డపై వందేళ్ల పోరాట చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దేశాన్ని మతోన్మాద, కార్పొరేట్ శక్తుల నుండి విముక్తి చేసి సమసమాజ స్థాపన కోసం నిరంతరం పోరాటాలు సాగించిందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చెడే చంద్రయ్య తెలిపారు.శుక్రవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో "ఇంటింటికి సిపిఐ – పోరాటాల పార్టీకి చేయూత నివ్వండి" అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఎప్పుడూ




ముందుండి పోరాడుతుందని, ప్రజలు పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రేకల శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు ఉప్పుల శాంతి కుమార్, కంచనపల్లి ఉపసర్పంచ్ బెల్లి శ్రీకాంత్, కందుకూరి వెంకన్న, బొనుగా సుదర్శన్ రెడ్డి, సోలిపురం నాగిరెడ్డి, సుందరయ్య కిషోర్, ప్రసాద్, సంతోష్, వంశి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు శాపంగా మారిన ప్రైవేట్ పాఠశా ఫీజు

**అడ్డగూడూరు, ఏప్రిల్ 10 (ప్రభాత వార్త)**

:అడ్డగూడూరు మండలం గోవిందపుర గ్రామంలో ఉన్న పాల్లోటి ప్రైవేట్ పాఠశాల పేద విద్యార్థులకు శాపంగా మారిందని సిపిఎం మండల సహాయ కార్యదర్శి బుర్ర అనిల్ కుమార్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సూరారం రాజు మాదిగ ఆరోపించారు.ఈ మేరకు శుక్రవారం వారు మండల విద్యాధికారి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించి పాఠశాల యాజమాన్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఫీజులు పూర్తిగా చెల్లించలేదనే కారణంతో విద్యార్థులను పరీక్షలకు అనుమతించకపోవడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు.పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువులో వెనుకబడే ప్రమాదం ఉందని, ఇది వారి భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య హక్కును ఇలా



నిరాకరించడం సరైంది కాదని అన్నారు.అదేవిధంగా విద్యా సంవత్సరం పూర్తికాకముందే కొత్త అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించడం పాఠశాల వాణిజ్య ధోరణిని సూచిస్తోందని విమర్శించారు. వెంటనే సంబంధిత అధికార యంత్రాంగం జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో భీమ్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త**




భువనగిరి పట్టణంలోని జలీల్ పుర మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14 నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే భీమ్ యాత్ర ర్యాలీ పోస్టర్ ను శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మజీద్ కమిటీ అధ్యక్షుడు ఇగ్బాల్ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, మజీద్ కమిటీ ప్రధాన కార్యదర్శి కాజమ్ అహ్మద్, స్థానిక వార్డ్ కౌన్సిలర్ బుర్హానుద్దీన్ లు మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలలో కులమతాలకు అతీతంగా మహనీయుల యొక్క సేవలు వారి త్యాగాలు, పోరాటాలను వచ్చే తరాలకు తెలియజేయటానికి ఉత్సవాలు చాలా దోహదపడతాయని అన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావి తన రాజ్యాంగం ద్వారా బడుగు బలహీనవర్గాల ప్రజల న్యాయమైన హక్కులను కల్పించారని తెలిపారు.ఈ భీమ్ యాత్రలో ప్రజలు కులమతాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అమీర్ ఉద్దీన్, మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు ఎండి సుజావుద్దీన్, షేక్ హమీద్ పాషా, అమేర్, మహేతబ్,మాజీ కౌన్సిలర్ ఇరపాక నరసింహ,ఇటుకల దేవేందర్,కుతాడి సురేష్, తదితరులు పాల్గొన్నారు

## జిల్లా అదనపు కోర్ట్ ను తరలించకుండా చర్యలు తీసుకువాలి

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త**



జిల్లా అదనపు కోర్టుని భువనగిరి నుండి తరలించకుండా చర్యలు తీసుకోవాలని భారత్ అసోసియేషన్ అధ్యక్షుడు నిసంగి విద్యాసాగర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఆయన కోర్ట్ తరలించ కుండా చర్యలు తీసుంటాం అని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు శ్రీనివాస్ రెడ్డి, మేడబోయిన యాదగిరి, శారదా, ఉడతా సురేష్,పడాల శ్రీనివాస్,గోదా వెంకటేష్, బొమ్మ వెంకటేష్, బార్ కౌనిల్ సభ్యులు సీనియర్, నాయవాదులు పాల్గున్నారు.




## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

**రామన్నపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ముమ్మాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బృందంతో కలిసి గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రైవేటు పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాల మిన్న అనే నినాదంతో గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ తో పాటు నోటు పుస్తకాలు, నాణ్యతతో కూడిన పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి, ఉపాధ్యాయులు కోటేశ్వర్, ఉప సర్పంచ్ తిరుపాల ఐలయ్య, ఆంజనేయ స్వామి గుడి చైర్మన్ బాలగోని గణేష్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మొటె మారయ్య, గురజాల రాంరెడ్డి, గోపగోని సహదేవ్, వార్డు సభ్యులు వీరమల్ల లింగ స్వామి, శ్రీశైలం, తిరుపాల భిక్షపతి, ఎర్ర కాటమయ్య, శానగొండ వెంకటేశ్వర్లు, దావనూరు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

**సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహా**



**రామన్నపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సి.పి.ఐ పార్టీ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని పద్మశాలి కాలనీలో తిరుగుతూ ప్రజా సమస్యలపై అధ్యయనం చేశారు. మాట్లాడుతూ ప్రభుత్వ అర్హులైన వారందరికీ పింఛన్లు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేద వారికి ఇవ్వాలని, రైతు భరోసా సకాలంలో వేసి రైతులకు అండగా ఉండాలని కోరారు. ఇంటింటికి సిపిఐ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, అసెంబ్లీలో సిపిఐ ప్రతిపాక్ష పాత్రను ఘనంగా పోషిస్తుందని అన్నారు ఈ కార్యక్రమం విజయ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి,గంగాపురం వెంకటయ్య, బిక్షపతి, కళ్లెం యాదగిరి,రచ్చ దయాకర్ తదితరులు పాల్గొన్నారు

## మహిళా అభివృద్ధి సాధికారత పై అవగాహన సదస్సు

**. ఆత్మకూరు ఎం ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

ఆత్మకూర్ ఎం మండలంలో సర్వేపల్లి గ్రామంలో మహిళ అభివృద్ధి సాధికారత కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భవనంలో బోస్కో సేవా కేంద్రం వేల్ డు సౌజన్యంతో నీడ్స్ మంచి పరిసరాల విద్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యా ఆర్థిక స్వాతంత్ర సామాజిక సామానుతో చట్టపరమైన హక్కుల ద్వారా బలోపేతం స్త్రీలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా స్వయం శక్తితో ఎదగాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కోఆర్డినేటర్ ఏ శిరీష బి బి కే లావణ్య, భారతమ్మ ,కవిత కె చంద్రకళ, పద్మ ,సత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సన్నాళ్ల ధరల్లో కోత. రైతులకు మిగిలిన వ్యథ

**మిర్యాలగూడ,ఏప్రిల్ 10. ప్రభాతవార్త:.**

ప్రస్తుత యాసంగి సీజన్ లో సన్న రకం ధాన్యాన్ని విక్రయించేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఆయకట్టు, ఆయకట్టే తర ప్రాంతాల నుండి సాగు చేసిన వివిధ రకాల సన్నధాన్యం ప్రస్తుతం మిర్యాలగూడ పట్టణానికి ముమ్మరంగా వస్తున్న తరుణంలో ప్రజా ప్రతినిధులు అధికారుల మాటలను బేఖాతరు చేస్తూ మిల్లర్లు సిండికేట్ గా మారి రైతుల అవసరాలను సొమ్ముగా చేసుకుంటూ జి ఎస్ ఆర్,కె ఎల్ ఎన్, మహేంద్ర చింట్లు తదితర సన్నరకం ధాన్యాన్ని మద్దతు ధర కట్ట తక్కువగా క్వింటాకు ..2,000 నుండి ..2,150 కొనుగోలు చేస్తూ రైతులను నిలువుగా దోపిడీ చేస్తున్నట్లు పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన వ్యవసాయపెట్టుబడులతో పాటు వాతావరణ పరిస్థితులను తట్టుకొని ఎన్నో వ్య యప్రాయాసాలకోర్చి ఆరుగాలం శ్రమించి ధాన్యాన్ని పండించిన రైతులను మిల్లర్లు పచ్చ గింజ పేరుతో రేట్లు తగ్గించి దగా చేస్తున్నరన్నారు. మద్దతు ధరకు మంగళం పాడిన మిల్లర్లు తరుగు పేరుతో లోడుకు 30 కిలోలతోపాటు హమాలీ, గుమస్తా రుసుము తదితర పేర్లతో ప్రతి లోడుకు ..1,500నుండి ..2,000/ వరకు దోచుకుంటున్నారని పలువురు రైతులు వాపోతున్నారు. మిల్లులకు ఇతర ప్రాంతాల నుండి ధాన్యం రాక పెరగడంతో



ఇది అదునుగా భావించిన మిల్లర్లు సిండికేట్ గా మారి ధాన్యం కొనుగోళ్లలో ధర ను తగ్గించడంతో పాటు పలుకొ ర్రీలను పెట్టి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇతర సన్నాలకు కేవలం ..2,180నుండి ..2,300 పెట్టడంతో దూర ప్రాంతాల నుండి వచ్చిన రైతులు దిక్కుతోచక ధాన్యాన్ని తప్పని పరిస్థితుల్లో విక్రయించాల్సి న పరిస్థితి నెలకొందన్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడి నామ మాత్రం తనిఖీలతో తూకాల్లో సైతం తేడాలు ఉన్నాయని పలువురు రైతులు పేర్కొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

పట్టణంలోని షాబునగర్లో పేకాట ఆడుతున్న ఆరుగురుని శుక్రవారం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసారు. మిర్యాలగూడ వన్ టౌన్ సీఐ నాగభూషణరావు తెలిపిన వివరాల ప్రకారం జానపాటి రవి ఇంట్లో డబ్బులు పెట్టి అందర్ బహార్ ఆట ఆడుతున్నరన్న విశ్వాసనీయ సమాచారం మేరకు దాడి చేయగా జానపాటి రవి, శంకర్, ఎల్. రవి, లింగయ్య, లక్ష్మణ్ కుబెంద్ర, నాగయ్యలు పేకాట ఆడుతూ పట్టుబడినట్లు పేర్కొన్నారు. వీరివద్దనుంచి రూ. 5600 నగదు, ఐదు మొబైల్ ఫోన్లు, మూడు బైకులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకున్నట్లు సీఐ పేర్కొన్నారు.

## కమల దళంలో నాయకుల చేతివాటం

**మాడుగులపల్లి, ఏప్రిల్ 10ప్రభాత వార్త**

కమలదళం లో, కమలం పార్టీ నాయకులే, కిందిస్థాయి లో, చేరాల్సి న, అందాల్సి న వారికి డబ్బులు చేరాకుండా, మధ్యలోనే నాయకులు నొక్కేసినట్లు వస్తున్న వార్తలపై ప్రజలు, ఇటు బీజేపీ కింది స్థాయి క్యాడర్ గుసగుసలు వినపిస్తున్నాయి. ఓ పక్క కేంద్ర బీజేపీ తెలంగాణాలో బీజేపీ ని అధికారంలో కి, తీసుకురావాలని, తీవ్ర ప్రయత్నాలు చేస్తుంటే, మండల పార్టీ హోదాలలోని నాయకులు పార్టీ అభివృద్ధి కి, కృషి చేయకుండా,ఎన్నికల సమయంలో పార్టీ నుంచి వచ్చే సొమ్మును జేబులో వేసుకుని బరిలో నిలిచిన వారికి మొండి చేయి చూపిస్తూ పార్టీ పరువు తిస్తున్నారని బీజేపీ లోని కొందరు మండిపడుతున్నారు

## సూర్యనాయక్ తండాలో వైద్య శిబిరం

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త)**



:సూర్యన్యాక్ తండా గ్రామపంచాయతీలో అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అసంక్రమణ వ్యాధుల గుర్తింపుకు శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కృష్ణ నాయక్, వైద్యాధికారి డాక్టర్ భూక్యా నాగేష్ నాయక్ సమక్షంలో జరిగిన ఈ శిబిరంలో రక్తపోటు, మధుమేహం, నోటి మరియు సర్వైకల్ క్యాన్సర్తో పాటు కంటి, చెవి, ముక్కు, గొంతు సంబంధిత పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను త్వరగా గుర్తించి నియంత్రణలో ఉంచుకోవచ్చని తెలిపారు. వేసవి కాలానికి సంబంధించిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. సర్పంచ్ కృష్ణ నాయక్ గ్రామ ప్రజలు ఇలాంటి శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## వడ్లు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**కొనుగోళ్లు వేగవంతం చేయాలి...రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్.**

**..జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త:**



మండలంలో వడ్లు కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి, కొనుగోళ్లను వేగవంతం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సంఘం జిల్లా కమిటీ సభ్యుడు వజ్జ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన, యాసంగి సీజన్ ప్రారంభమైనప్పటికీ కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను పెంచి, వడ్ల కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు. అనంతరం జరిగిన సమావేశంలో జాజిరెడ్డిగూడెం నూతన మండల కమిటీని ఎన్నుకుని, మండల అధ్యక్షుడిగా సంపతి వెంకన్న, కార్యదర్శిగా ఎల్లావుల ఐలయ్యలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనపై విస్తృత ప్రచారం

**నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్10**



మండలంలోని తుమ్మడం గ్రామంలో వ్యాధి నిర్మూలన పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని గ్రామ సర్పంచ్ బుర్రి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయము గోడలపై తన సొంత ఖర్చులతో ఎయిడ్స్ నిర్మూలన అవగాహనకు సంబంధించి "వై ఆర్ జీ కేర్ లింక్ వర్కు స్కీమును " కార్యక్రమంలో భాగంగా నా ఆరోగ్యం నాకు హెచ్ఐవి క్షయ, సుఖ ఎ ఆర్ టి వ్యాధులకు సంబంధించిన పలు అంశాలతో కూడిన అంశాలను సర్పంచ్ తన సొంత ఖర్చులతో గోడలపై రాయించినట్లు తెలిపారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు ఉచితమని రక్త పరీక్షలు చేసిన వారిని గోప్యంగా ఉంచుతామని పరిక్ష రిపోర్టులు ఉచితమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డి ఆర్ పి చారి. సూపర్వైజర్ సుజాత, గాయత్రి, గ్రామ సెక్రెటరీ లింగయ్య, జిపిఓ నజీర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వార్త



## హోమియో వైద్యం పై అవగాహన కార్యక్రమం



**మాడుగులపల్లి, ఏప్రిల్ 10ప్రభాత వార్త**

ప్రతి సంవత్సరం,ఏప్రిల్ 10 న హోమియోవైద్య దినోత్సవాన్ని జరుపుకుంటారు, ప్రముఖ ప్రఖ్యాత జర్మన్ వైద్యుడు, డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ శ్యామ్యూల్ హనేమూన్ జయంతి,రోజున అయన గౌరవార్థం ప్రపంచ హోమియో దినోత్సవాన్ని జరుపుకుంటారు. హోమియో దినోత్సవం సందర్భంగా కన్నెకల్ హోమియో వైద్యాశాల యందు, సర్పంచ్ సర్నాల నాగరాజు తో, కలసి గ్రామస్థులకు హోమియో వైద్యం పై అవగహన కల్పించిన హోమియో వైద్యురాలు చందన. కార్యక్రమం లో గ్రామస్థులు యువత తదితరులున్నారు

## ఆలగడప టోల్ గేట్ వద్ద చెక్ పోస్ట్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**



బియ్యం పరిశ్రమలు విస్తరించి ఉన్న మిర్యాలగూడకి ఇతర ప్రాంతాల నుంచి ధాన్యం రాకను నిలువరించేందుకు అధికార యంత్రాంగం సమాయత్తం అయింది. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో వరికోతలు ముమ్మరమై భారీగా ధాన్యం మిల్లులకు వస్తున్న నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుంచి ధాన్యం రాకుండా నిలువరించే చర్యలు ప్రారంభించారు. ఈ ప్రాంత రైతుల సౌకర్యం కోసం శుక్రవారం మండల పరిధిలోని ఆలగడప వద్ద స్పెషల్ డ్రైవ్ చేపట్టి ప్రత్యేక చెక్ పోస్ట్ ఏర్పాటు చేసారు. పౌర సరఫరాల శాఖ, పోలీసు, రెవిన్యూ, శాఖల అధికారులు సంయుక్తంగా మిర్యాలగూడ కి వస్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేసారు. ఇతర జిల్లాలతో పాటు పక్క రాష్ట్రము నుంచి ధాన్యం తెస్తున్నారా అన్న కోణంలో ప్రతి లారీని తనిఖీ చేశారు. ధాన్యం సేకరణ ప్రారంభమై వడ్లు మిల్లులకు రవాణా అవుతున్న సందర్భంగా ధాన్యం ఎక్కడినుంచి వస్తోంది, ఏ మిల్లుకి వెళ్తోంది, రైతు పేర్లతో సహా పూర్తి వివరాలను సిబ్బంది నమోదు చేసుకుంటున్నారు. ఇతర ప్రాంతం రైతులు తమ ధాన్యం తీసుకు రావద్దని సూచన చేసారు. అధిక మొత్తంలో ధాన్యం వస్తే మిల్లర్లు ధర తగ్గించే పరిస్థితి ఏర్పడుతుందని ముందస్తుగా అధికార యంత్రాంగం ఇతర ప్రాంతాల నుంచి ధాన్యం నిలువరించేలా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ తనిఖీల్లో పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్, ఎం వి ఐ చంద్రశేఖర్, మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య,ఆర్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పూలే, అంబేద్కర్ జయంతి వేడుకలు జయప్రదం చేయాలి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**



బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఈనెల 11, 14 తేదీల్లో నిర్వహించనున్న పూలె, అంబేద్కర్ ల జయంతి వేడుకలు జయప్రదం చేయాలని సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం మిర్యాలగూడ బీసీ భవన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు పిల్లలకు విద్యను అందించడం కోసం పూలే దంపతులు చేసిన త్యాగం తో పాటు భారత రాజ్యాంగ నిర్మాణం కొరకు అంబేద్కర్ చేసిన కృషి ని భవిష్యత్ తరాలకు చెప్పాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చిలకరాజు శ్రీనివాస్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక నోటిఫికేషన్ విడుదల .....

**నేరేడుచర్ల మున్సిపాలిటీలో 4 గురు కో ఆప్షన్ సభ్యులకు ఎన్నిక .....**

**ఈనెల 18లోగా దరఖాస్తులు చేసుకోవాలి .........**

**మున్సిపల్ కమిషనర్ నాగరాజు**



*నేరేడుచర్ల ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీలో 4 గురు కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు మున్సిపల్ కమిషనర్ చెన్నూరి నాగరాజు శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేశారు, మున్సిపల్ పరిపాలనలో ప్రత్యేక పరిజ్ఞానము అనుభవము కలిగి ఉన్న ఇరువురు సభ్యులలో ఒక మహిళ సభ్యురాలు, అల్ప సంఖ్యాక వర్గాలకు చెందిన ఇరువురు సభ్యులలో ఒక మహిళ సభ్యురాలు ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేశారు, కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు కావలసిన అర్హతలు నియమ నిబంధనలను వెల్లడించారు, మున్సిపల్ పరిపాలనలో ప్రత్యేక పరిజ్ఞానం అనుభవం కలిగి ఉన్న కోఆప్షన్ సభ్యుల ఎన్నిక అర్హతలు మున్సిపల్ కౌన్సిల్ లో నీ ఓటర్ జాబితాలో రిజిస్టర్ ఓటర్ అయి 21 సంవత్సరాలు తక్కువ కాకుండా ఉండాలి, మున్సిపల్ కౌన్సిల్ లో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, వార్డు పదవి కలిగి ఉండాలి లేదా ఈ పదవులన్నిటి కలిపి మొత్తం ఐదుసంవత్సరములకు తక్కువ కాకుండా కాల వ్యవధితో పదవి కలిగి ఉండాలని, మున్సిపాలిటీలో ఉన్న రెవెన్యూ మండల పరిధిలోని గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ పదవి కలిగి ఉన్న లేదా ఈ పదవులన్నిటికీ కలిపి మొత్తం ఐదు సంవత్సరములకు తక్కువ కాకుండా కాల వ్యవధితో పదవి కలిగి ఉండాలి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్లో మూడు సంవత్సరముల కాల వ్యవధితో పని చేసిన అడ్వకేట్ అయి ఉండాలి, కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము, స్థానిక సంస్థల్లో గెజిటెడ్ పోస్టులో పనిచేసి పదవీ విరమణ పొంది పురపాలక శాఖలో ప్రత్యేక పరిజ్ఞానము అనుభవం కలిగి ఉన్నవారు ఉండాలి, అల్ప సంఖ్యాక వర్గములకు చెందిన కోఆప్షన్ సభ్యులకు మున్సిపల్ కౌన్సిల్ ఓటర్ జాబితాలో రిజిస్టర్ అయి 21 సంవత్సరములకు తక్కువ కాకుండా ఉండాలి, అల్ప సంఖ్యాక వర్గములకు ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బౌద్ధులు, జెరాష్ట్రియన్లు అయి ఉండాలి, ఈ అర్హతలు కలిగి ఉండి ఆసక్తి కలవారు దరఖాస్తు తో పాటు అర్హతలకు సంబంధించిన పత్రాలను జతపరిచి ఈనెల 18వ తారీకు సాయంత్రం ఐదు గంటల లోపు పురపాలక సంఘ కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు




# పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :*

కార్మికుల సమస్యల పరిష్కా రానికి పోరాటాలే మార్గమని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యు లు పల్లె వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ ముందు న్యాయమైన కోర్కెల కోసం మూడు రోజులుగా నిరవధిక దీక్షలు చేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు శుక్రవారం మద్ద తు తెలిపి ఆయన మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల న్యాయమైన డిమాండ్ కోర్కెలను ప్రభుత్వం వెంటనే పరిష్క రించాలని కోరారు. గతంలో సబ్ స్టేషన్ ఆపరేటర్స్ గా పనిచేస్తున్న వారిని గ్రేడ్ 1, గ్రేడ్ 2,గ్రేడ్ 3, గ్రేడ్ 4 కార్మికులుగా విభజించి కేటగిరి వైజ్ గా తక్కువ వేతనాలు చెల్లిస్తూ వె ట్టిచాకిరీ చేయించుకుంటున్నారని అన్నారు. రెగ్యులర్ ఉద్యోగికి ఇస్తు న్న వేతనం, సౌకర్యాలు సమాన పనికి సమాన వేతనం ఆర్టిజన్ వర్కర్లకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్ వర్కర్స్ కు రెగ్యులర్ సర్వీస్ రూల్స్ అమలు చేసి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను,రైస్ మిల్ అధ్యక్షులు ఇంటి తిరపయ్య, ఆర్టి జన్ ఉద్యోగుల ఉమ్మడి నల్గొండ జిల్లా చైర్మన్ కొండ నకులుడు, డివి జన్ చైర్మన్ ఎం నర సింహారావు మల్లయ్య, రామచంద్రయ్య, విజ య్, పంగ వీరభద్రం, ప్రభాకర్, డివి జన్ పరిధి లోని ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.




# క్షయ నిర్మూలన మనందరి సామాజిక బాధ్యత

*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :*

క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సామా జిక బాధ్యతగా గుర్తించి కృషి చేయాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని మాధవ రాయని గూడెం బస్తీ దవాఖాన ఆవరణలో నిక్షయ్ శిబిర్ కార్యక్ర మం నిర్వహించి మాట్లాడుతూ నిక్షయ్ శిబిర్ ప్రచారం భారత దేశా న్ని క్షయ రహిత దేశంగా మార్చే లక్ష్యం గా నిర్వహించే 100 రోజుల కార్యక్రమమన్నారు. ఈ కార్యక్ర మం ద్వారా సామూహికంగా క్షయ నిర్ధారణ కొరకు స్పుటం పరీక్ష, ఎక్స్రే పరీక్ష, సైట్ టీబి ఇంజక్షన్ ద్వారా పరీక్షలు నిర్వహించి రోగు లను త్వరితంగా గుర్తించడం సకా లంలో వారికి మందులు అందించ డం జరుగుతుందన్నారు. నిక్షయ్ శిబిర్ కార్యక్రమం టీబీ ద్వారా సంభవించే మరణాలు తగ్గించడం, క్షయ సంరక్షణ కోసం చేసే ఖర్చును సున్నాకు తగ్గించటం ముఖ్య లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ప్రసాద్, ఆరోగ్య సిబ్బం ది ఇందిరాల రామకృష్ణ, ఆర్ మాధ వి, ఉదయగిరి శ్రీనివాస్, గండు ప్రశాంతి, ట్రీట్మెంట్ సూపర్వైజర్ మమత, ఐసీటీసీ కౌన్సిలర్ విజ య్, కౌన్సిలర్లు నందిగామ శ్రీనివాస్, మోదాల కామేశ్వరి ఆశా కార్యక ర్తలు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*హుజూర్ నగర్ రూరల్, ఏప్రియల్ 10, ప్రభాతవార్త:*

తెలంగాణా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి రైతులు మద్దతు ధర పొందాలని హుజూర్ నగర్ తహాసీల్దార్ బండ కవిత రైతులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని అమరవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ కర్నాటి శిరీష వీర నాగిరెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వరి కోసిన తరవాత రైతులు తేమ శాతం 17 కన్నా తక్కువగా ఉండేలా ధాన్యం ఆరబెట్టి కొనుగోలు సెంటర్ వద్దకు తీసుకొని వచ్చిన ధాన్యంకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఏ గ్రేడు ధాన్యం 2389, బి గ్రేడ్ ధాన్యం రూ 2369 లకు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 500 బోనస్ కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. ధాన్యం కాటా వేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయనున్నట్లు వివరించారు . ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ ఏవో స్వర్ణ , ఉప సర్పంచ్ కర్నాటి వీరనాగి రెడ్డి , ఏఈవో , కార్యదర్శి పోలేబోయిన సైదులు ,ఆర్ ఐ , గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.



# 16 న కౌలు రైతుల సమావేశం

*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ వేణుగోపాల సీతారామ చంద్ర స్వామి సర్వేనెంబర్ 505 నుండి 558 వరకు ఉన్న దేవాదాయ భూములైన 447 ఎకరాలు సాగు చేస్తున్న కౌలు రైతులు 2026 2028 వరకు మూడు సంవత్స రాల పాటు కౌలు ఖరారు కోసం ఈనెల 16న కౌలు రైతుల సమావే శం పట్టణంలోని సీతారామ చంద్ర స్వామి దేవాలయం ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు ఈవో గుజ్జుల కొండారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆధ్వ ర్యంలో ఈ కౌలు ఖరారు సమావేశం జరు గుతుందని ఆయన తెలిపారు కావున సంబంధిత కౌలు రైతులం దరూ సమావేశానికి హాజరు కావా లని కోరారు

# ప్రతి ఒక్కరూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి

*నేరేడుచర్ల ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరూ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలని బొడల్ దిన్న సర్పంచ్ వంగాల సుజాత జ్ఞానేశ్వర్ రెడ్డి అన్నారుశుక్రవారం నేరేడుచర్ల మండలం బోడల్ దిన్న, చింతకుంట్ల అంగన్వాడి కేంద్రంలో



పోషణ పక్షంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జబ్బులు రాకముందే జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్యాన్ని పరి రక్షి ంచుకోవాలని, ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు బాలింతలకు మహిళ లకు విద్యార్థులకు అందజేస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకో వాలని కోరారు,సూపర్వైజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూగర్భిణీ స్త్రీలు రక్తహీ నత రాకుండా ఆకుకూరలు, కూరగాయలు తో పాటు పప్పులు అధికంగా తీసుకున్నట్లయితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారు బాలింత కూడా మంచి ఆహారం తీసుకున్నట్లయితే పిల్లలకు తగినంత పాలు వస్తాయని పిల్లలకు 6 సంవత్సరాలలోపు మెదడు ఎదుగుదల 90!! అభివృద్ధి చెందుతుంది కాబట్టి ఈ వయసులో ఉన్నపిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని తరచుగా ఇవ్వడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు వయసు తగ్గ బరువు, ఎత్తుకు దగ్గర బరువు పెరుగుతారు అని తెలిపారు ,ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ఉషారాణి,విజయ్ కుమార్ రెడ్డి అంగన్వాడి టీచర్లు అర్ సంధ్య , ఎల్ గోరి గర్భవతులు ,బాలింతలు తల్లులు ,అమ్మమ్మలు నానమ్మలు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతులను ఇచ్చిన మైహోమ్

*మేళ్ళచెర్వు ఏప్రిల్, 10 ప్రభాతవార్త:*

స్థానిక మైహోమ్ ఇండస్ట్రీయస్, మహాసిమెంట్ ప్రాంగణములో శుక్రవారం కార్పోరేట్ సామాజీక బాధ్యత కార్యక్రమాలలో భాగంగా 14జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూరీభా పాఠశాలలకు చెందిన 42మంది 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు 2 లక్షల 52 వేల రూపాయలు నగదు బహుమతులు మహాస్కాలర్ అవార్డులు, ప్రశంసాపత్రాలను ప్లాంట్ హెడ్ నందనమూడి శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్ శ్రీరామ్ అందచేసారు. మొదటి బహుమతి 8వేలు, 2వ బహుమతి 6వేలు, 3వ బహుమతి 4వేలు ఒక్కొక్క పాఠశాలకు 18 వేల చొప్పున 14 పాఠశాలల విద్యార్థులకు అందచేశారు. తొలుత జ్యోతి ప్రజ్వళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఫాతిమాబేగం, సలీం షరీఫ్, శ్రీనివాసరావు, వెంకటాచారి, పొనగండ్ల నారపరెడ్డి, దేవుడు, సత్యనారాయణప్రసాద్, వెంకటేశ్వర్లు, దివ్య, మేఘన, మహాలక్ష్మి తో పాటు యం.ఇ.ఓ.లు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పరిశ్రమ అధికారులు పాల్గొన్నారు.



# దుండగులను తక్షణమే శిక్షించాలి

**రాజాపేట ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాజెక్టు కాంగ్టి మండలం రాసోల్ గ్రామంలో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్ వసంత కుమారీని ఆ గ్రామంలోని ఇద్దరు మహిళలు ముగ్గరు పురుషులు కలిసి చెట్టుకు కట్టేసి కొట్టడంతో పాటు గుండు గీయిస్తామని గాడిద మీద కూర్చోబెట్టి ఊరంతా తిప్పుతామని అనేక రకాలుగా హింసించిన ఈ ఐదుమంది దుండగులను తక్షణమే శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని అంగన్వాడి యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బూరుగు స్వప్న, చిలువేరు రామకుమారీ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ వసంత కుమారి అదే గ్రామంలో 1985 నుండి అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తూ బెస్ట్ అంగన్వాడి టీచర్ గా ఆమెకు పేరు ఉన్నదన్నారు . ఏప్రిల్ 7వ తేదీన అంగన్వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వసంత కుమారీని మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఆ గ్రామానికి చెందిన ఐదు మంది సభ్యులు వసంత కుమారుని కేంద్రం నుండి బయటకు లాక్కెళ్ళి చెట్టుకు కట్టేసి కొట్టడం జరిగిందని, కొడుతున్న క్రమంలో వసంతకుమారి వారిని కొట్టొద్దని వేడుకున్నప్పటికీ వినలేదన్నారు. వసంత కుమారి భర్త ప్రైవేట్ సంస్థలో 12 సంవత్సరాల క్రితం వచ్చినప్పుడు ఏజెంట్ గా పనిచేశాడని, ఆ గ్రామంలో ఉన్న ప్రజల వద్ద డబ్బు వసూలు చేసి ఆ సంస్థలో కట్టాడని, తర్వాత ఆ సంస్థ అందరినీ మోసం చేయగా వసంతకుమారి భర్తతో పాటు ఆ సంస్థలో పనిచేసిన ఏజెంట్స్ అందరూ ఆ సంస్థ పైన కేసు పెట్టారని, ఈ అంశానికి వసంత కుమారికి ఎలాంటి సంబంధం లేదని అయినా కట్టేసి కొడుతున్న క్రమంలో ఉన్న ఒక ఎకరా పొలం అమ్మి డబ్బులు చెల్లిస్తానని ప్రాధేయపడినప్పటికీ వినలేదన్నారు.

కనికరించకుండా చెట్టుకు కట్టేసి కొట్టడమే కాదు, గుండు గీయిస్తామని ఊరంతా గాడిద మీద తిప్పుతామని వాళ్ళు అనేక రకాలుగా వసంత కుమారుని ఇబ్బందులకు గురి చేశారన్నారు . ఈ క్రమంలో వసంతకుమారి తోటి అంగన్వాడీ టీచర్స్ కు ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పి తక్షణమే పరిసర గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ టీచర్స్ సిఐటియు నాయకులు సంఘటన స్థలానికి వెళ్లి దాడి చేస్తున్న వారిని ఖండించి ఆమెను విడిపించడం జరిగిందని స ం ఘ ట న స్ స్ ం వివరించారు. విధుల్లో ఉన్న అంగన్వాడి టీచర్ ను లాకెల్లడం, మహిళ పేరుతో ఇష్టం వచ్చిన బూతులు తిట్టడం, చెట్టుకు కట్టేసి కొట్టడం, సంబంధంలేని ఆర్థిక అంశాన్ని అంగన్వాడీ టీచర్ పైన మోపడం అత్యంత దుర్మార్గమని వీరిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని, అట్లాగే ప్రజలను మోసం చేసిన ఆ సంస్థ పైన తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సంస్థ నుండి డబ్బులు వసూలు చేసి ప్రభుత్వమే ప్రజలకు చెల్లించే బాధ్యత చేపట్టే విధంగా, కుమారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం రక్షించాలని డిమాండ్ చేశారు.



## స్టాఫ్ నర్స్ ఫలితాల్లో సంగ్య తండా వాసి ప్రతిభ

**తుర్కపల్లి ,ఏప్రిల్ 10 ప్రభాతవార్త**



తెలంగాణ ప్రభుత్వానికి చెందిన మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డ్ తాజాగా విడుదల చేసిన నర్సింగ్ ఆఫీసర్ ( స్టాఫ్ నర్స్) ఫలితాల్లో తుర్కపల్లి మండలం సంగ్య తండాకు చెందిన దిరావత్ మోనిక ప్రతిభ సాధించింది. పేద కుటుంబానికి చెందిన దిరావత్ సర్వన్ నాయక్ నాలుగవ సంతానంగా జన్మించిన మోనిక చిన్ననాటి నుండే చదువుపై ఆసక్తి చూపిన ఆమె ప్రభుత్వ మోడల్ స్కూల్లో ఇంటర్ వరకు విద్యను అభ్యసించింది. అనంతరం తన ప్రతిభతో హైదరాబాదులోని ప్రముఖ వైద్య సంస్థ ఆయన నేమ్స్ లో బిఎస్సి నర్సింగు సీటును సాధించింది చదువు పూర్తి చేసిన తర్వాత అదే ఆసుపత్రిలో సేవలు అందిస్తూ ప్రభుత్వ ఉద్యోగాల కోసం కృషిచేసింది. తన కృషి పట్టుదలతో మొదటి ప్రయత్నంలోనే నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగాన్ని సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. గిరిజన కుటుంబానికి చెందిన మోనిక విజయం పట్ల గ్రామస్తులు బంధువులు వర్షాన్ని వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు.ఆమె విజయంతో గ్రామంలోని యువతకు ఆదర్శంగా నిలిచింది

## గురుకులాలకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

**మోటకొండూర్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ప్రభుత్వపాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు గురుకులానికి ఎంపికైనట్లు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి తెలిపారు.ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన 5వ,తరగతి గురుకుల సీట్ల ఎంపిక కోసం పరీక్ష నిర్వహించి ఫలితాలు విడుదల చేసింది.దీంతో ప్రభుత్వ పాఠశాలలో 4వ, తరగతి చదువుతున్న ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన వడ్డేమాను శాన్వి, మండల కేంద్రానికి చెందిన జంపాల ప్రణీత ఎంపి కైనట్లు తెలిపారు.కష్టపడి గురుకులాల్లో సీటు సాధించినందుకు పాఠశాల ఉపాధ్యా యులు,తోటి విద్యార్థులు,తల్లిదండ్రులు వారిని అభినందించారు.

## పేద విద్యార్థినికి సంఘమిత్ర సేవా సమితి సాయం

**ఆలేరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

సంఘమిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రగతి స్కూల్లో 7వ తరగతి చదువుతున్న బి. అక్షయకు ఆర్థిక సహాయం అందించారు. పేదరికం కారణంగా ఫీజు చెల్లించలేని పరిస్థితి ఉన్నట్లు తెలుసుకున్న 8వ వార్డు కౌన్సిలర్, సంఘమిత్ర సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల సంపత్, విద్యార్థిని చదువు ఆగిపోకూడదనే ఉద్దేశంతో ఆమె ఫీజును చెల్లించారు. ఈ సందర్భంగా విద్యార్థిని నానమ్మ సంపత్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే విద్యార్థిని చదువులో సహకరిస్తున్న ప్రగతి స్కూల్ యాజమాన్యానికి సంపత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కంతుల శంకర్, పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్డేమాన్ నరేందర్, బింగి భాను, కటకం నవీన్, సుంకరి సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం విజయవంతం

**రాజాపేట ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

రాజాపేట మండలం రేణిగుంట గ్రామంలో శుక్రవారం జరిగిన వైద్య శిబిరం విజయవంతమైంది. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రేణికుంట గ్రామంలో హెల్త్ క్యాంపు జరిగింది. ఈ క్యాంపును గ్రామ సర్పంచ్ కర్రె వెంకటేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం వల్ల అందరికీ వైద్యం అందుతుందని పేర్కొన్నారు బిపి,, షుగర్,క్యాన్సర్,టీబీ వారికి పరీక్షలు చేసి మందులు అందచేశారు ఈ కార్యక్రమంలో మండలవైద్యధికారి డాక్టర్ మోసెస్ రాజ్, హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ భీకు నాయక్, ,హెల్త్ అసిస్టెంట్లు ఉపేందర్, కవిత ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లగూడెంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**రాజాపేట ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

రాజాపేట మండలం మల్ల గూడెం గ్రామ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని శుక్రవారం పిఎసిఎస్ సెక్రటరీ సిల్వేరు చంద్రశేఖర్ గౌడ్ కు సర్పంచ్ జెన్నపల్లి బాలరాజు రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు రైతులు వినతి పత్రం అందజేశారు. సుమారు 20 లారీల ధాన్యం పంట పండుతుందని నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాముకుంట ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించాలంటే ఇబ్బందులు నష్టాలు ఎదురవుతున్నాయని వివరించారు. దీంతో రైతులు అవస్థలు పడుతున్నారని వెంటనే కిలోమీటర్ లోపు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## గొలుసు కట్టు చెరువులన్నింటినీ నింపాలి.

**రాజాపేట ఏప్రిల్ 10 ప్రభాతవా**



రాజాపేట మండలంలోని గొలుసు కట్టు చెరువుల నుండి తక్షణమే నింపి కరువు ప్రాంతమైన రాజపేటను ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజయ్య ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం లు అన్నారు. ఇంటింటికి సిపిఐ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం మండలంలోని బొందుగుల లో పాల్గొని మాట్లాడారు. తలాపున తపాస్ పల్లి ప్రాజెక్టు ఉన్నప్పటికీ చెరువులు ఎండిపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాలేశ్వరం జలాలు వాగుల ద్వారా వృధాగా పోతున్నాయని వాటిని ప్రణాళిక బద్ధంగా, యుద్ధ ప్రాతిపదికన తక్షణమే గొలుసు కట్టు చెరువులన్నింటిని నింపి మండల రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రెండో విడతలో అరులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు పైబడిన వారందరికీ తారతమ్య భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందజేయలని కోరారు. లేనిచో సిపిఐ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లూరి రాములు , తరిగొప్పుల సిద్ధులు, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త

## ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించాలి

**తుర్కపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించాలని సర్పంచ్ బొత్త రాములు అన్నారు.శుక్రవారం తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నందు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం గంధముల నందు ప్రీ ప్రైమరీ ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సుజాత మాట్లాడుతూ జడ్పీ హైస్కూల్ కు 5వ తరగతి విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోవాలని కోరారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాకూబ్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అంగన్వాడి టీచర్లు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## హెచ్ పి వి వ్యాక్సిన్ ను సద్వినియోగం చేసుకోవాలి



**తుర్కపల్లి ,ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

హెచ్ పి వి వ్యాక్సిన్ ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ రుచిరా రెడ్డి అన్నారు శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలలో గర్భసంచి క్యాన్సర్ నివారక హ్యూమన్ పాపిలోమా వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు బాలికలకు అందరికీ ఈ వ్యాక్సిన్ ను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## పిఎసిఎస్ కు 12 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**రాజాపేట ఏప్రిల్ 10 ప్రభాతవా**

రాజపేట మండలంలోని 12 గ్రామాలకు పిఎసిఎస్ కు ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంజూరి అయినట్లు సెక్రటరీ సిల్వేరు చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన వివరాలు చెబుతూ రాజాపేట, పాముకుంట, పుట్టగూడెం, సింగారం, కుర్రారం, బొందుగుల, సోమవారం, లక్ష్మక్కపల్లి, చల్లూరు, బేగంపేట, రేణికుంట, నర్సాపురం గ్రామాల పరిధిలో కేంద్రాలు మంజూరి కాగా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా ఐకెపి కి మంజూరి అయిన ఏడు కేంద్రాలలో సింగారం గ్రామం కూడా ఉండడం పట్ల అటు ఐకెపి ఇటు పిఎసిఎస్ వారు అయోమయంలో పడ్డారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి కుట్టు శిక్షణ దోహదం

**రాజాపేట ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

మహిళలు స్వశక్తితో ఎదగడానికి కుట్టు శిక్షణ కేంద్రాలు ఉపయోగపడతాయని కాల్వపల్లి సర్పంచ్ ఇంజ లక్ష్మీ అన్నారు. శుక్రవారం హ్యాండ్ ఆప్ హెల్త్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యం లో గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. మహిళలు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. హ్యాండ్ ఆఫ్ హెల్త్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జైపాల్ రెడ్డి తబీత, కోఆర్డినేటర్ క్రిస్టఫర్ ,పాస్టర్ స్టీవెన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఇంజ నరేష్, ఉప సర్పంచ్ కళ్లెం పాండు వార్డు సభ్యులు చేర్యాల లక్ష్మయ్య కళ్ళెం గణేష్ పెంట ఆంజనేయులు ఇంజ కృష్ణ ఇంజ స్వప్న బాబు ఇంజ మనేమ్మ మదర్ పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలకు ఏర్పాటు చేయాలి

**సూర్యాపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**

ఏప్రిల్ 20 నుండి 27 వరకు నిర్వహించే తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ కె.సీతారామరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా విద్యా శాఖ, ఇంటర్మీడియట్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 20 వ తేదీ నుండి 27 వ తేదీ వరకు టెన్త్, ఇంటర్ పరీక్షలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ప్రతి రోజు రెండు సేషన్లలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు మొదటి సెషన్, మద్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం వరకు రెండో సెషన్ లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సూర్యాపేట జిల్లాలో ఓపెన్ టెన్త్ పరీక్షల కొరకు 06 పరీక్ష కేంద్రాలు, ఓపెన్ ఇంటర్ పరీక్షల 11 సెంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 990 మంది పదో తరగతి, 2012 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్ష రాసేలా ఏర్పాటు చేశామన్నారు. పదవ తరగతి పరీక్షల కోసం 06 గురు సిట్టింగ్ స్క్వార్డ్, 50 మంది ఇన్విజలేటర్లు, ఇంటర్మీడియట్ పరీక్షల కోసం 11 మంది సిట్టింగ్ స్క్వార్డ్,



101 మంది ఇన్విజలేటర్ల ను పరీక్షల నిర్వహణకు నియమించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీరు, విద్యుత్ సదుపాయం, ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సెంటర్ దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు కూడా పరీక్షా కేంద్రాలకు తీసుకు రాకూడదని అన్నారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రాలకు చెరవేసేందుకు ఆర్టీసీ బస్సులు సిద్దంగా ఉంచాలని అదనపు కలెక్టర్ చెప్పారు. పరీక్షలు పూర్తి అయ్యే వరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రవీందర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, డిఐఈఓ భానునాయక్, ఆర్టీసీ, పోస్టఆఫీస్, వైద్యశాఖ, పోలీస్ రెవిన్యూ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## జెడ్ పి సిఈఓ గా శిరీష బాధ్యతలు స్వీకరణ



**సూర్యాపేట, ఏప్రిల్ 10 (ప్రభాత వార్త)**

:సూర్యాపేట జిల్లా పరిషత్ నూతన ముఖ్య కార్యనిర్వహణాధికారిగా డి. శిరీష శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం, సూర్యాపేట జిల్లా శాఖ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షులు పంతిని శ్రీధర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి రణధీర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గుయ్యని ప్రసాద్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మునగాల శ్రీనివాస్ రావు, కోశాధికారి మణికుమార్, ఉపాధ్యక్షులు దశరథ, ఆర్గనైజింగ్ సెక్రటరీ నవీన్ కుమార్‌తో పాటు పద్మనాభం, శ్రీనివాస్, మదన్మోహన్ రెడ్డి, ఇమామ్, కృష్ణ మోహన్, అనిల్ కుమార్, నాగేశ్వర్ రావు, లచ్చయ్య, రేసు మల్లేష్, అశోక్, రవి, ప్రియాంక, వలియాద్ బేగం, మంగమ్మ, నర్సింహా రావు, విజయ్ కుమార్, నజీర్ మరియు పలువురు సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, నూతన సీఈఓ సారథ్యంలో జిల్లా పరిషత్ పాలన మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలుకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

## ప్రభుత్వ వైద్య అధికారిగా ఎంపికైన వేల్పుచర్ల యువతి

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 10 (ప్రభాత వార్త):**



మండల పరిధిలోని వేల్పుచర్ల గ్రామానికి చెందిన దేగల జ్ఞానసుందరి కుమార్తె దేగల ప్రతిభ బి.ఎస్.సి నర్సింగ్ పూర్తి చేసి, ఇటీవల జరిగిన ప్రభుత్వ నియామకాల్లో నర్సింగ్ ఆఫీసర్‌గా ఎంపికైంది. ప్రస్తుతం ఆమె హైదరాబాద్ పంజాగుట్టలోని నిమ్స్ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ నర్సింగ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తోంది. చిన్నప్పటి నుంచే వైద్య రంగంలో సేవ చేయాలనే లక్ష్యంతో కృషి చేసిన ప్రతిభ, నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ కనబరచి ఈ అవకాశాన్ని సాధించింది. మెడికల్ రంగానికి సంబంధించిన పరీక్షలకు సమర్థంగా సిద్ధమై ఓపెన్ కేటగిరీలో ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా గ్రామస్థులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు

## సాదా బైనమా పై సిబ్బందికి అవగాహన సదస్సు

**.సూర్యాపేట, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త):**



సాదా బైనామా అమలు ప్రక్రియను రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా నిర్వహించాలని సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల సమావేశ మందిరంలో రెవెన్యూ సిబ్బందికి ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం సూర్యాపేట రెవెన్యూ డివిజన్ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించగా, డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, జీపీఓలు పాల్గొన్నారు. సాదా బైనామా దరఖాస్తుల పరిష్కార విధానం, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలు, అమలులో పాటించాల్సిన మార్గదర్శకాలపై ఆర్డీవో సిబ్బందికి వివరణ ఇచ్చారు. రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా ఈ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించాలని ఆర్డీవో సూచించారు

## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ

**అర్వపల్లి, ఏప్రిల్ 10 (ప్రభాత వార్త)**



:అర్వపల్లి మండలంలోని అంగన్వాడీ కేంద్ర పరిధిలో అంగన్వాడీ టీచర్లందరికీ 4జి సామ్‌సంగ్ మొబైల్ ఫోన్లు పంపిణీ చేయడం జరిగింది. అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు నిర్వహించే 14 రకాల సేవలను సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ ఫోన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ అనిత టీచర్లకు ఫోన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అనితతో పాటు టీచర్లు ధనలక్ష్మి, భాగ్యమ్మ, రాధ, పరమేశ్వరి, శివరంజని, విజ్జి, సునంద, నాగమణి, అంజమ్మ, సవిత, కళమ్మ, సునీత, వెంకటరమణ, రేణుక, విజయలక్ష్మి, జ్యోతి, లింగమ్మ, పద్మ, శ్రీదేవి, లిల్లీ, రజియా, నవనీత, సరోజ, కవిత తదితరులు పాల్గొన్నారు

## భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి

**సూర్యాపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**



భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం వి సి కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు కావలసిన భూసేకరణ నిమిత్తం ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇరిగేషన్, రైల్వే, ఇండస్ట్రియల్ పార్క్ మొదలగు అభివృద్ధి పనులకు కావలసిన భూమి నిమిత్తం భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, ఆర్డీవోలు వేణుమాధవ్, శ్రీనివాసులు, సూర్యనారాయణ, ఇ ఇ, డి ఇ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతులను రాజులుగా చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**మద్దిరాల ఏప్రిల్ 10 ప్రభాత వార్త :**



రైతులను రాజులుగా చేయడమే కాంగ్రెస్ పార్టీ దేయమని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని మండల సమైక్య1 మండల సమైక్య 2మహిళా సంఘమిత్ర ఆధ్వర్యంలోనూ ముకుందాపురం, జి కొత్తపల్లి, చందుపట్ల గ్రామాల్లో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అదేవిధంగా రైతులకు రుణమాఫీ రైతు భరోసా సన్న వడ్లు కు 500 రూపాయల బోనస్ ఇచ్చిన ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులు వరి ధాన్యమును ఐకెపి కేంద్రంలో తీసుకోచ్చేటప్పుడు 17!! తేమ శాతం వచ్చే విధంగా కల్లాల వద్దనే ఆరబెట్టుకునిరావాలని ఏ గ్రేడ్ ధాన్యానికి 23 89 బి గ్రేడ్ ధాన్యానికి 23 69 రూపాయలు మద్దతు ధర పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిల మల్లు యాదవ్ పచ్చి పాల సుమతి వెంకన్న యాదవ్ తాళ్ల పెల్లి సురేష్ గౌడ్ బొబ్బిలి వెంకన్న ఏవో అనీషా రుపిఏపీఎం శ్రీనివాస్ సీసీ సుధాకర్ గ్రామ సర్పంచులు పాల్వాయి కరుణాకర్,రాంపక నాగరాజు మీసాల సాగరిక భాస్కర్ రావు కర్ణాకర్ వాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సుధాకర్ రెడ్డి కొమ్ము వెంకన్న కొమ్మ అంజయ్య మహిళా సంఘం సభ్యురాలు రైతులు తదితరులు ఉన్నారు

## ఉపాధి హామీ పనులను వినియోగించుకోవాలి



**తిరుమలగిరి ఏప్రిల్ 10 ప్రభాతవార్త.**

జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పని కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్ బోయపల్లి కృష్ణయ్య అన్నారు. శుక్రవారం నాడు తిరుమలగిరి మండలం తాటిపాములలో 2026 సంవత్సరం ఉపాధి హామీ పనులను ప్రారంభించి మాట్లాడారు. ఎండల తీవ్రత దృష్ట్యా పనులు జరిగే సమయంలో ఉపాధి హామీ కూలీల కోసం టెంట్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, ఎల్లమ్మ పంచాయతీ కార్యదర్శి, రాజు వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, రమేష్ కూలీలు తదితరులు పాల్గొన్నారు

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**తిరుమలగిరి ఏప్రిల్ 10 ప్రభాతవార్త.**



రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని సర్పంచ్ బోయపల్లి కృష్ణయ్య అన్నారు. శుక్రవారం నాడు తిరుమలగిరి మండలంలోని తాటిపాములలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండలం తాసిల్దార్ హరిప్రసాద్, ఏఈఓ వెంకట్ రెడ్డి పిఏసిఎస్ సీఈవో విజయ కృష్ణారెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర యాదగిరి పొట్టి సజన్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయని కృష్ణ పొట్టి రమేష్ ఎర్ర శీను గ్రామ రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తిరుమలగిరి ఏప్రిల్ 10 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో పీఏసీఎస్ ఐకెపి సెంటర్ ను ప్రారంభించిన మార్కెట్ కమిటీ మరియు మున్సిపల్ చైర్మన్ యెల్సొజు చామంతి నరేష్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి లు శుక్రవారం నాడు ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి వడ్ల గింజలు ప్రభుత్వం కొనుగోలు చేసింది అన్నారు రైతులు దళారులను నమ్మకుండా నేరుగా పిఏసిఎస్ ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద మాత్రమే వడ్లను విక్రయించాలని వారు సూచించారు దళారులను నమ్మి మోసపోవద్దని వారు చెప్పారు నాణ్యమైన వడ్లను తీసుకొచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని వారు సూచించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు అన్ని సక్రమంగా నిర్వహించాలని



వారు సూచించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఏమోజు గోవిందమ్మ రవీందర్ తాసిల్దార్ హరిప్రసాద్ ఏఈఓ వెంకట్ రెడ్డి , పీఏసీఎస్ సీఈఓ విజయకృష్ణ రెడ్డి మరియు వార్డ్ కౌన్సిలర్, పనికేరి లక్ష్మి మ్మ యాదగిరి జక్కుల రమేష్ , కందుకూరి గీత బాబు పత్తేపురం త్రిశూల్, భూక్యా యాకూబ్ నాయక్ మరియు మోదుగు లింగ రెడ్డి ఎల్సొజు మహేష్ , ముఖేష్ పీఏసీఎస్ ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తొలగించిన బారికేడ్లు

**చౌటుప్పల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

హైదరాబాద్ విజయవాడ ప్రధాన జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా చౌటుప్పల్ పట్టణంలోని తంగడపల్లి క్రాస్ రోడ్డు వద్ద ప్రయాణికులకు బార్కెట్ల ఏర్పాటుతో ప్రయనికులు, పట్టణ వసూలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఉషయం పై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే అడ్డుగా ఉన్న బారికేడ్లు ను తొలగించాలని అధికారులను కోరారు. దీంతో మున్సిపాలిటీ చైర్మన్ పావని డిఎస్పీ పట్టోళ్ల మధుసూదన్ రెడ్డి తో కలిసి అడ్డుగా ఉన్న బారికేడ్లను శుక్రవారం తొలగించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విజయ




మోహన్, చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్, కౌన్సిలర్ పాక చిరంజీవి, డిసిసి కార్యదర్శులు చింతల సాయిలు, బత్తుల లింగస్వామి గౌడ్, పల్లె సురేందర్ రెడ్డి, శివారెడ్డి, వెంకటేశం, దయాకర్, వెంకటేశం, శ్రీకాంత్, బాబు, సోహెల్ తదితరులు పాల్గొన్నారు. కాగా రోడ్డుకు అడ్డంగా ఉన్న బారికేడ్లు తొలగించడం పట్ల పట్టణ వసూలు హర్షం వ్యక్తం చేశారు.

## చౌటుప్పల్ లో ఓపెన్ ఫ్లై ఓవర్ ని నిర్మించాలి

సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు బురుగు కృష్ణా రెడ్డి

**చౌటుప్పల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

చౌటుప్పల్ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చౌటుప్పల్ బస్టాండు ఎదురుగా ఓపెన్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని వేయాలని పలువురు సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం చౌటుప్పల్ ఆర్డీవో వెల్మ శేఖర్ రెడ్డి కి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి మాట్లాడుతూ చౌటుప్పల్ చెరువు అలుగునీరు సాఫీగా వెళ్లే విధంగా హైవేకి రెండవ వైపు ఉన్న అండర్ డ్రైనేజీ లో కి పైప్ లైన్ ద్వారా కలిపి చెరువు నిండినప్పుడు, చెరువు కట్టకు, కాలనీవాసులకు ,హైవే రోడ్డు పైకి ,షాపుల్లోకి, నీరు రావడం జరుగుతుంది. రెండవ వైపు ఉన్నటువంటి డ్రైనేజీకి పైపులైన్ కలపాల్సిందిగా కోరారు. హైవే రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తిచేసి, రోడ్డుకు ప్రజలు అటువైపుకు వెళ్లే విధంగా తాత్కాలికంగా వెసులుబాటు కలిగించాలని కోరారు. రోడ్డుకు రెండవ వైపు ప్రభుత్వం ఆసుపత్రి,



కూరగాయల మార్కెట్, స్కూల్స్, ఉండడం వల్ల ప్రయాణికులు ,ప్రజలు, అటువైపు వెళ్లాలంటే చాలా దూరం నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. రోడ్డు విస్తరణ త్వరగా పూర్తిచేసి తాత్కాలిక రోడ్డు దాటే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, ఆదిమూలన నందీశ్వర్, ఆకుల ధర్మయ్య, కందగట్ల ఆనంద్, కొండే శ్రీశైలం, తూర్పునూరు మల్లేశం, బోయ యాదయ్య, జంగయ్య, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది

## మూడో రోజు కొనసాగిన ఆర్టిజన్ల సమ్మె



**చౌటుప్పల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలోని విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయం ముందు ఆర్టిజన్లు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరింది. డివిజన్ పరిధిలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్లందరూ సమ్మెలో పాల్గొని నిరసన తెలిపారు. రాష్ట్ర జేఏసీ తరఫున 1104 రాష్ట్ర నాయకుడు కృష్ణ సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. న్యాయబద్ధమైన ఆర్టిజన్ల సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్ కార్మికులందరికీ ఏపీ ఎస్పీ రూల్స్ ను వర్తింప జేయాలని కోరారు. ప్రభుత్వం అంగీకరించే వరకు సమ్మె విరమించేది లేదని కృష్ణ తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్మికులు కృష్ణవేణి, అనిత, డివిజన్ చైర్మన్ విజయ్ కుమార్, పవన్, బాల శంకర్ ఇతర కార్మికులు పాల్గొన్నారు

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

**నూతనకల్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త.**

.భార్య భర్తల మధ్య వచ్చిన చిన్న తగాదాతో అలిగి పిల్లలతో పుట్టింటికి భార్య వెళ్లడంతో మనస్థాపానికి గురై ఓ వ్యక్తి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున నూతనకల్ మండలం పెద్ద నేమిలా జరిగింది మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద నేమిలా చెందిన చింతమల్ల కార్తీక్ భార్య మోనిక రెండు నెలల క్రితం చిన్న తగాదా వల్ల తన ముగ్గురు పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లడంతో అప్పటినుండి ముభావంగా ఉంటూ శుక్రవారం తెల్లవారుజామున ఇంట్లో ఎవరూ లేరు సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపాం

## ముదిరాజ్ నాయకుల ముందస్తు అరెస్ట్

**అసెంబ్లీ ముట్టడి భగ్నం చేసిన పోలీసులు**



**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 10 (ప్రభాత వార్త)**

:రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బడుగు, బలహీన వర్గానికి చెందిన ముదిరాజ్ కులాన్ని బీసీడి నుండి బీసీఏ వర్గంలోకి మార్చాలని డిమాండ్ చేస్తూ ముదిరాజ్ సంఘ ఐక్య వేదిక అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో అర్వపల్లి పోలీసులు ముందస్తు అరెస్టులకు దిగారు. మండల పరిధిలో జిల్లా ముదిరాజ్ సంఘ నాయకులను అదుపులోకి తీసుకుని ముట్టడిని భగ్నం చేశారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ రాములు మరియు కానిస్టేబుల్ బాలకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు కనుకు శ్రీనివాస్, అలవాల వెంకట స్వామి, భైరబోయిన నాగయ్య, సాయిని మధు, మేకల సంతోష్, జిన్నే అశ్విన్ తదితరులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ చర్యపై ముదిరాజ్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తమ సామాజిక న్యాయం కోసం చేస్తున్న ఉద్యమాన్ని అణచివేయడం సరికాదని, ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.




## అన్నదాత ఆనందమే ప్రభుత్వ ధ్యేయం



**నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్ 10**

రాష్ట్రంలోని అన్నదాతల ముఖాలలో చిరునవ్వు చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ని డమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. శుక్రవారం మండలంలోని ముప్పారం గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లంపల్లి రోజా కృష్ణ, మాజీ సర్పంచ్అల్లం పల్లి మైసయ్య, గుంటిక గూడెం గ్రామ సర్పంచ్ జి సుగుణలోహిత్ రెడ్డి, కొండా శ్రీనివాస్ రెడ్డి,ఏపీఎం నరహరి , మాజీ ఎంపీటీసీ లు భాస్కరి నాగేంద్ర నారాయణ, కంచి పాపయ్య చెరువు చైర్మన్ కోట్ల సైదయ్య, మాజీ సర్పంచ్ చిలుకల గంగాధర్, చరక సంధ్య శ్రీనివాస్, మల్లిక, సీసీ నరసింహ చారి, తంగమని, మేరెడ్డి వెంకటరమణ, శెట్టి , వీరేశం, గోశెట్టి కృష్ణయ్య, తరి వెంకటేశం రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మహిళా ఏఎన్ఎం, వాచ్ ఉమెన్ కమ్ స్కావెంజర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్10**

నిడమనూరు మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహమునందు కాంట్రాక్ట్ పద్ధతిలో మహిళా ఏఎన్ఎం మరియు వాచ్ ఉమెన్ కం స్కావెంజర్ గా పనిచేసేందుకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి లావూరి.వెంకన్న నాయక్ తెలిపారు. మహిళా ఏఎన్ఎం అభ్యర్థులు ఇంటర్ విత్ ఏఎన్ఎం కోర్సు పాసై ఉండాలని తెలిపారు వాచ్ ఉమెన్ 40 సంవత్సరాల లోపు వయసు కలిగి నిడమనూర్ మండలానికి బంధించిన స్థానిక అభ్యర్థులు ఈనెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇట్టి దరఖాస్తును మోడల్ స్కూల్ నందు దరఖాస్తు సమర్పించవలసిందిగా తెలిపారు. పూర్తి వివరాలకు7993354872కు సంప్రదించాలని కోరారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడు హత్య

**చివ్వెంల, ఏప్రిల్10, ప్రభాతవార్త:**

యువకుడు అనుమానస్పద స్థితిలో హత్యకు గురైన సంఘటన చివ్వెంల మండల పరిధిలోని ఏంజీనగర్ తండా లో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన రత్నావత్ మణిభార్గవ్(22) ఆటోడ్రైవర్ రోజు లాగే ఆటో నడిపేందకు వెళ్లిన మణిభార్గవ్ రాత్రి ఇంటికి రాలేదు. శుక్రవారం తెల్లవారు జామున తండా శివారులో ఆటో వద్ద విగత జీవిగా పడి ఉండడంతో తండా వాసులు గమనించి పోలీసలుకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకన్న పోలీసులు హత్యాగా భావించి క్లూస్ టీమ్ ద్వారా ఆధారాలు సేకరించినట్లు సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ కనకరత్నం తెలిపారు. మణిభార్గవ్ హత్యా చేసి ఉంటారని మెడకు తాడుతో ఉరి వేసినట్లు ఆనవాల్లు గుర్తించినట్లు తెలిపారు. తండాకు చెందిన సిరి తో అక్రమ సంబందం పెట్టుకున్నాడని సిరి భర్త సాయి అతని బందువులు హత్యకు పాల్పడి ఉంటారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నట్లు తెలపారు. సిరితో అక్రమ సంబందం పెట్టు కోవడమే ఇందకు గల కారణాలు అయి ఉంటాయని అనుమానం వ్యక్తం చేసినట్లు తెలిపారు. మృతదేహం వద్దకు స్పెషల్ డాగ్స్, స్పెషల్ టీమ్స్, వచ్చి ఆధారాలు సేకరించారు మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేపట్టి త్వరలోనే నిందుతులను అదుపులోకి తీసుకుని వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. తెలిపారు

## మోడల్ కాలనీ కి సీతా రామచంద్రస్వామి పేరు పెట్టాలి

*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హుజూర్ నగర్ పట్టణ పరిధిలో ఫనిగిరి గట్టు మోడల్ కాల నీలో నిర్మించిన 2160 ఇండ్ల కాల నీ కి సీతారామచంద్రస్వామి కాలనీ గా నామకరణం చేయాలని బిజెపి పట్టణ పార్టీ



అధ్యక్షుడు కొండ హరీ ష్ గౌడ్ కోరారు. శుక్రవారం భారతీ య జనతా పార్టీ ఆధ్వర్యంలో రామస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న మోడల్ కాలనీ సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లకు సీతారామ చంద్రస్వామి పేరును అధికారికంగా ప్రకటించా లని కోరుతూ గృహ నిర్మాణ శాఖ డీ ఈ ఈ కి వినతి ప త్రం అందించి మాట్లాడుతూ సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల భూములు సీతారామచంద్ర స్వామి దేవాలయ భూములని ఈ ప్రాంతం మొత్తం ఎప్పటినుంచో స్వామి పేరుతోనే పిలవబడుతుంద ని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ ప్రాం తంలో పేదలకు రాజకీయాలకతీ తం గా ఇండ్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి,నాయకులు పైడిమర్రి విజయ్ తదితరులు పా ల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారి నీ బెదిరించి న వ్యక్తికి జరిమానా

*నేరేడుచర్ల ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

ప్రభుత్వ అధికారిని బెదిరించిన వ్యక్తికి 5000 రూపాయల జరిమానా లేదా మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి ఎన్ రోజా రమణి శుక్రవారంతీర్పు చెప్పినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ తెలిపారు, ఎస్ ఐ వివరాల ప్రకారం 2019 సంవత్సరంలో పాలకీడు మండలం శూన్య పహాడ్ గ్రామానికి చెందిన నక్క శ్రీనివాస్ (27) మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకంలో అదనపు ప్రోగ్రాం అధికారిగా పనిచేస్తున్న ఇరుగు నాగయ్యను బెదిరించగా నాగయ్య నేరేడుచర్ల పోలీస్ స్టేషన్లో చేసినఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగాఅప్పటి డి.ఎస్.పి రఘు విచారణ చేశారు, నేరం రుజువు కావడంతో నేడు అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎన్ రోజా రమణి నిందితుడికి 5000 రూపాయల జరిమానా లేదా మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించ నట్లు తెలిపారు

## ప్రజల కనీస అవసరాల పట్ల వార్డుసభ్యులు శ్రద్ధ చూపాలి

*మేళ్ళచెర్వు ఏప్రిల్10 ప్రభాతవార్త:*

స్థానిక మండల పరిషత్ కార్యాలయములో శుక్రవారం 8గ్రామ పంచాయితీలకు చెందిన తొలివిడత వార్డుసభ్యుల శిక్షణాసదస్సు ముగింపు సభలో యం.పి.డి.ఓ. ఖాజాఅజ్గర్అలీ మాట్లాడుతూ మండలములోని అన్ని గ్రామాలలో వార్డుసభ్యులందరూ గ్రామప్రజల కనీస అవసరాల పట్ల త్రాగునీరు, వీధిలైట్లు, విద్య, వైద్యము, గ్రామపరిశుభ్రతపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. 5రోజుల శిక్షణా కార్యక్రమాలలో విధులు, భాద్యతలు, ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు, గ్రామాల అభివృద్ధి, పాలకవర్గ సమావేశాలు, నాయకత్వలక్షణాలు, సేవాకార్యక్రమాలు, ఇంకా వివిధ అంశాల గురించి సుధీర్ఘముగా శిక్షణ ఇచ్చారు. ముగింపు సంధర్భముగా శిక్షణా సర్టిఫికేట్లను అందచేశారు. ఈ కార్యక్రమాలలో శిక్షణా అధికారులు యాకోబురెడ్డి, మహేశ్, రమేశ్, వెంకన్న, కార్యదర్శులు మహ్మద్ అబ్దుల్ ఫరీద్, పవన్ మ్కార్, మోసిన్, గురవారెడ్డి, వీరబాబు, రశీదు, రామకృష్ణ, సునీత, కార్యాలయ అధికారులు అబ్దుల్ సుభాణీ, జగదీష్ కుమార్, చంద్రకళ, రహిమాన్, అతీఫ్ పాటు 8గ్రామాల వార్డుల సభ్యులు పాల్గొన్నారు.



## వైభవంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు

*మేళ్ళచెరువు ఏప్రియల్10ప్రభాతవార్త*

స్థానిక శ్రీదుర్గాదేవి, శ్రీఇష్టకామేశ్వరీసమేత శ్రీస్వయంభుశంభులింగేశ్వరస్వామి శ్రీగోదాభూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి, శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయాలలో శుక్రవారం సంధర్భముగా అమ్మవార్లకు సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, దైవనామస్మరణ భజనలు, విశేష అర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో పెండ్లి లచ్చయ్య, నాగేళ్ళ శంబిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, భాణుకిరణ్శర్మ, సాయిమహేశశర్మ, సుధర్శనం ప్రసాదా చార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసా దాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయంలో ఘనంగా గోపూజ

*హుజూర్ నగర్ రూరల్ ,ఏప్రిల్ 10 ,ప్రభాతవార్త*

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానంలో శుక్రవారం గోపూజ



కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ములుగు లింగంబాబు, సత్యవతి దంప తులు, ములుగు భాస్కర్, వీణ దంపతులు సహకరించారు.ఈ కార్యక్ర మం లో ఆలయ కార్యా నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ,ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్,ధర్మకర్తలు యరగాని సతీష్, ప్రార్థన బోయిన గంగయ్య,గూడేపు నాగలింగం,పిట్టల గురవయ్య, అద్దంకి సంధ్య, కస్తల శంకర్, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, శ్రీనివా సచా ర్యులు, వెంకటేశ్వరరావు,నరేందర్, శ్రీనివాసరావు,వెంకన్న, నాగేశ్వర రావు ,లక్ష్మి, పుష్ప, అరుణమ్మ,పద్మ, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, ఉపేందర్ ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## క్షేత్ర పర్యటనలతో విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయి

*గరిడేపల్లి, ఏప్రిల్10, ప్రభాతవార్త :*

విద్యార్ధుల క్షేత్ర పర్యటనలతో పాఠ్య పుస్తకాలలోని అంశాలను ప్రత్యక్ష అనుభవాల ద్వారా అవగాహన పెంచి, విద్యా ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరుస్తాయని గడ్డిపల్లి శ్రీ అరబిందో గ్రామీణాభివృద్ధి సంస్థ కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డా డి నరేష్ అన్నారు . గత పదిరోజులుగా జూనియర్ కాలేజీ విద్యార్ధులకు కేవీకే లో జరుగుతున్న సమ్మర్ ఇంటర్న్ షిప్ శుక్రవారం తో ముగిసింది .ఈ కార్యక్రమంలో కాలేజీ విద్యార్థుల కు వ్యవసాయంపై ఆసక్తి కలిగేలా నర్సరీ నిర్వహణ, వర్మీ కంపోస్టింగ్, మట్టి



పరీక్షలు, బయోఫర్టిలైజర్స్ వినియోగం, ఐపీఎం వంటి అంశాల్లో ట్రైనర్లు టి. శ్రీను, బి. డానియెల్, ఎం. శాంతిప్రియ శిక్షణ ఇచ్చారు. టీజీఎంఎస్ జూనియర్ కాలేజ్ గడ్డిపల్లి, కేజీబీవీ పెన్‌పహాడ్, టీజీఎంఎస్ జూనియర్ కాలేజ్ ఆత్మకూర్ (ఎస్) విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తా

*హుజూర్ నగర్ క్రైమ్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్ (ఉపాధ్యక్షులు) గా ఎన్నికైన జక్కుల వీరయ్యను బార్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ హాల్ లో తోటి న్యాయవాదులు ఆయనకు గజమాల వేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానం అనంతరం జక్కుల



వీరయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అత్యధిక మెజారిటీతో గెలిపించిన న్యాయవాద మిత్రులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమానికి, బార్ అసోసియేషన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అసోసియేషన్ సభ్యుల మధ్య సమన్వయం పెంచేలా ప్రణాళికలు రూపొందిస్తామని జూనియర్ న్యాయవాదులకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కొణతం శ్రీనివాస్ రెడ్డి,నగేష్ రాథోడ్, పల్లి అలెగ్జాండర్, కుక్కడపు సైదులు,గురుమూర్తి,నారాయణ రెడ్డి,విజయదుర్గ, పండ్ల నాగరాజు,ఉదారి యాదగిరి,పిన్నపురెడ్డి వెంకటరెడ్డి,శృతి,పెండెం సాయి,కందుల శంభిరెడ్డి,బ్రహ్మాచారి,చందు తదితర న్యాయవాద మిత్రులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ బిడ్డల ఆత్మగౌరవ పోరాటాన్ని అణిచివేయడం ప్రభుత్వ నిర్బంధమే : కీసరి నాగయ్య

*గరిడేపల్లి, ఏప్రిల్10, ప్రభాతవార్త:*

శాసన సభ ఎన్నికలప్పుడు ముదిరాజులను బీసీ డీ నుండి బీసీఏ లోకి చేరుస్తామన్న ఎన్నికల హామీని అమలు చేయకపోవడం ముదిరాజులను మోసం చేయటమేనని ముదిరాజ్, మత్స్యకారులు సంఘం జిల్లా నాయకులు కీసరి నాగయ్య ఆరోపించారు. రిజర్వేషన్ హామీని అమలుచేయాలని గాంధీ భవన్ ముట్టడికి తరలివెలుతున్న ముదిరాజ్ నాయకులను, కార్యకర్తలను శుక్రవారం గరిడేపల్లి పోలీసు లు అదుపులోకి తీసుకున్నారు . ఈ సంధర్భంగా కీసరి నాగయ్య మాట్లాడుతూ హక్కుల కోసం పోరాడుతుంటే రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు .అక్రమ అరెస్టులతో తమ పోరాటాన్ని అణిచివేయాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు .ఎన్నికలముందు రిజర్వేషన్లు మారుస్తామని మాటిచ్చి రెండు ఏళ్లు దాటినా ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు వేయక పోవడం ముదిరాజ్ సమాజాన్ని మోసం చేయటమేనని మండిపడ్డారు .తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులను రాజకీయంగా, ఆర్థికంగా ప్రభుత్వం చిన్నచూపు చూస్తూ విద్య, ఉద్యోగాల్లో తగిన ప్రాధాన్యత కల్పించకపోవడం వల్ల తమ బిడ్డల భవిష్యత్తు అంధకారమవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి వీడి వెంటనే వర్గీకరణ ప్రక్రియను చేపట్టాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ప్రధాని సైదులు ముదిరాజ్, చామకూరి దశరథ్ ముదిరాజ్, ప్రధాని వెంకన్న ముదిరాజ్, ప్రధాని అమరయ్య ముదిరాజ్, ప్రధాని వీరస్వామి ముదిరాజ్ మేడారం సైదులు ముదిరాజ్, కీసరి ఈశ్వర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.


CLASSIFIEDS
వార్త VAARTHA CLASSIFIEDS

SITUATION VACANT

★ ప్రముఖ IT Company లో పార్కింగ్ ఏరియాలో పని చేయుటకు గార్డ్స్ కావలెను. జీతం 24400 (ESI PF కలుపుకుని). 12 Shift. Call - 9030111563

(Ro.No.1250)


గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


## నృత్య పోటీలలో ప్రతిభచాటిన నాగరాజుకు రవీంద్రభారతిలో ఘన సన్మానం

*గరిడేపల్లి, ఏప్రిల్10, ప్రభాతవార్త:*

ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ 2026 లో తెలంగాణ రాష్ట్రం తరుపున డ్యాన్స్ పోటీలలో పాల్గొని రాష్ట్రం తరఫున బహుమతులు సాధించిన గరిడేపల్లికి చెందిన కొత్తపల్లి నాగరాజు ను శుక్రవారం కళాకారుల తరుపున రవీంద్రభారతి లో ఘనంగా సన్మానించారు . రవీంద్ర భారతి డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి,తెలంగాణ సెక్రటేరియట్ జాయింట్ సెక్రెటరీ యామిని ,సెక్షన్ ఆఫీసర్ శ్రీశైలం లు



కొత్తపల్లి నాగరాజు ను ఘనంగా సన్మానించి ప్రశంస పత్ర సర్టిఫికెట్లు అంది ంచారు . రాష్ట్రం తరుపున మరిన్ని పోటీలల్లో పాల్గొని అవార్డులు సాధించాలని వారు ఆకాంక్షి ంచారు . ఈ కార్యక్రమంలో కళాకారులు పాల్గొన్నారు .

## పాఠశాల ప్రాంగణంలో మురికి నీరు .

**వార్త పత్రికలో కథనంపై హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు .**

**ఎంఈఓ పై ఎంపీడీవో ఆగ్రహం.. నోటీస్ లు జారీ చేయాలని ఆదేశం**

నూతనకల్.. ఏప్రిల్ 10 ప్రభాత వార్త..


పాఠశాల ప్రాంగణంలోకి
మురుగు నీరు
2 లో..
నూతనకల్‌లోని పీఎం శ్రీ జిల్లా ఉన్నత
పాఠశాలలో అపరిశుభ్ర వాతావరణం
పాఠశాలలోకి మురుగు రాకుండా చూడాలని
కోరుతున్న విద్యార్థులు

నూతనకల్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మురికి నీరు నిల్వ ఉండడంపై శుక్రవారం వార్త పత్రికల్లో వచ్చిన కథనానికి స్పందించిన ఎంపీడీఓ సునీత వెంటనే పాఠశాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. మండల విద్యాధికారి (ఎంఈఓ) రాము నాయక్‌పై ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో మురికి నీరు నిల్వ ఉండడంతో పాటు పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అపరిశుభ్ర వాతావరణం కారణంగా విద్యార్థుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాల ప్రాంగణంలోకి ఎలాంటి అధికారిక అనుమతి లేకుండానే కొందరు వ్యక్తులు డ్రైనేజీ పైప్‌లైన్ వేశారని, నిబంధనలకు విరుద్ధంగా పైప్‌లైన్ వేసిన వారికి వెంటనే నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఎంపీడీవో ఆదే శించారు. పాఠశాలల పరిశ ుభ్రత విషయంలో నిరక్ష ్యం సహించేది లేదని స్పష్టం చేశారు. పాఠశాల పరిసరాలను పరిశు భ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. స్థానికులు కూడా పాఠశాల పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు. వారి వెంట సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, ఎంపీఓ శశికళ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ధాన్యాన్ని నిలువ చేసే చోటు ఎక్కడా

**మిల్లుల్లోనే మూలుగుతున్న 3.34 మెట్రిక్ టన్నుల దాన్యం**

**ధాన్యం దిగుమతులకు చేతులెత్తేస్తున్న మిల్లర్లు**

**రా రైస్ కు నో ..బాయిల్డ్ రైస్ కు ఓకే..**

**అధికారులకు స్పష్టం చేసిన మిల్లర్లు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



ధాన్యం దిబ్బలతో మునిగిపోయిన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రస్తుతం తీవ్రమైన వ్యవసాయ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. రైతులు చెమటోడ్చి పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కుప్పలుగా పేరుకుపోతుండగా, రైస్ మిల్లులు పూర్తిస్థాయిలో నిండిపోవడంతో కొనుగోలు ప్రక్రియ పూర్తిగా స్తంభించింది. జిల్లాలో ఇప్పటికే సుమారు 3,34,615 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలు ఉండటం, ఈ నిల్వలు మిల్లుల సామర్థ్యాన్ని మించిపోవడం వల్ల మిల్లర్లు కొత్తగా ధాన్యం దించుకునేందుకు వెనుకంజ వేస్తున్నారు.మండలాల వారీగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద రోజురోజుకు ధాన్యం రాశులు పెరుగుతూనే ఉన్నాయి. మిల్లు ట్యాగింగ్ ప్రక్రియలో తీవ్ర జాప్యం నెలకొనడంతో కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం తరలింపు దాదాపు నిలిచిపోయింది. ఫలితంగా కేంద్రాలు నిండిపోవడంతో పాటు రహదారుల పక్కన, బహిరంగ ప్రదేశాల్లో కూడా ధాన్యం నిల్వ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొంతమంది రైతులు తమ ధాన్యం వద్దే రోజులు గడుపుతూ కాపలా కాస్తుండగా, నిల్వ ఎక్కువ కాలం కొనసాగితే నాణ్యత తగ్గి ధర పడిపోతుందన్న భయం వారిని వెంటాడుతోంది.జిల్లాలో ఏర్పడిన ఈ పరిస్థితి రైతులు, మిల్లర్లు, అధికార యంత్రాంగం మధ్య సమన్వయం లోపాన్ని స్పష్టంగా బయటపెడుతోంది. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని మిల్లు ట్యాగింగ్ ప్రక్రియను వేగవంతం చేయడం, పెండింగ్ బిల్లులను విడుదల చేయడం, అదనపు గోదాములు ఏర్పాటు చేయడం, రవాణా సదుపాయాలను మెరుగుపరచడం వంటి చర్యలు చేపట్టకపోతే పరిస్థితి మరింత విషమించే అవకాశముందని రైతు సంఘాల ప్రతినిధులు హెచ్చరిస్తున్నారుఇందులో కేవలం 39 వేల 309 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ ఇస్తే మిగిలిన 2 లక్షల 4 0 వేల 4 62 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులోనే నిల్వ ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి 2024 25 రబీ సీజన్ కు సంబంధించిన ధాన్యానికి తక్షణమే సీఎంఆర్ తీసుకునేలా ముగిసిన గడువును మరింత కాలం పెంచి ప్రభుత్వమే ఇతర ప్రాంతాల్లో యాసంగి ధాన్యాన్ని నిలువ చేసి మిల్లర్లు కోరిన డిమాండ్ మేరకు ధాన్యాన్ని తిరిగి మిల్లులోకి దిగుమతి చేసి ఎటువంటి కాల వ్యవధి లేకుండా ఎప్పటికప్పుడు సీఎంఆర్ ను సేకరిస్తే భవిష్యత్తులో ఈ సమస్య తిరిగి పునరావృతం కాదని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు

## మూడు నెలలు కావస్తున్న పూర్తికాని రోడ్డు

**మున్సిపల్ ఎన్నికల ముందు ఆరాటం ఆర్భాటం**

**ఎన్నికల తర్వాత దిక్కు దివాన లేదు**

**రెండు గ్రామాల ప్రజల తీవ్ర ఇబ్బందులు**

*మోత్కూర్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త*



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని జామ చెట్ల బావి కొండాపురం గ్రామాల మధ్యన రెండు కోట్ల రూపాయల నిధులతో వెచ్చించి బీటీ రోడ్డు నిర్మాణం కోసం ఎన్నికల ముందు ఎంతో ఆర్భాటంగా ఆరాటంగా ప్రారంభించి కంకర పోసి మూడు నెలలు కావస్తున్న నేటికీ నిర్మాణ పనులు పూర్తికాక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు వేస్తున్నామని మున్సిపల్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ పగటి కలగానే మిగిలిపోయింది రెండు గ్రామాల ప్రజలకు . పాఠశాల పిల్లలు, బాటసారులు, వాహనదారులు,రోడ్డుపై రోజు జారిపడుతున్నారు. అయినా ప్రజా ప్రతినిధులకు సోయలేదు కాంట్రాక్టర్ పట్టించుకునే నాధుడు లేదు. ప్రజల ముందు కాంట్రాక్ట్ ను బెదిరించడం తర్వాత దిక్కు దివానా లేక పనులు పూర్తిచేయక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . నిత్యం వందల మంది ప్రజలు రెండు గ్రాముల ప్రజలు ఈ రోడ్డుపై నుంచే మోత్కూరు మున్సిపాలిటీ చేరుకుంటారు. అయినా ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఏమాత్రం పట్టింపు లేదు. నిత్య రోడ్డుపై ప్రయాణించేవారు శాపనార్థాలు పెట్టిన పట్టించుకోవడం లేదంటే అతిశయోక్తి కాదు. రోజుకు రెండు మూడు ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుపైన నడవలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మోత్కూర్ మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలుతీవ్రంగా విమర్శిస్తున్నారు. . ఏది ఏమైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ఎమ్మెల్యే, మోత్కూర్ మున్సిపాలిటీ పాలకవర్గం, మరి అధికారులు పని పూర్తి చేసి నిత్యం ప్రమాదాలు జరగకుండా కాపాడాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. రెండు గ్రామాల ప్రజలే కాకుండా ఈ రోడ్డుపైన రామారం సీతారాంపురం పెర్మజాల బ్రాహ్మణపల్లి సుద్దాల ప్రజలు రోజు ప్రయాణిస్తుంటారు. రోడ్డు పనులు పూర్తి కాకపోవడంతో ఐదారు కిలోమీటర్లు దూరం ఉన్న గుండాల పైనుండి ప్రయాణిస్తున్నారు. దేవుడు కరుణించినా పూజారి కనికరించక రోడ్డు నిర్మాణ పనులు పూర్తికాక ప్రజలు ఇబ్బంది పడుతున్న దృష్టిలో ఉంచుకొని వెంటనే పనులు పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్ను కోరుతున్నారు

## రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అధికారులు బాధ్యతగా పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

సూర్యాపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

అరైవ్ అలైవ్ అనేది రోడ్డు భద్రత అవగాహన ఉద్యమమని దీనిలో అన్ని శాఖల అధికారులు బాధ్యత తీసుకుని రోడ్డు భద్రత చర్యల్లో భాగస్వామ్యం అవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ వి సి హాల్ నందు జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవే అధికారులు, ఆర్ అండ్ బి, రైల్వే అధికారులు, ఇరిగేషన్, ఆర్టీవో, ఎడ్యుకేషన్, డిఎంహెచ్వో, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈనెల 13వ తేదీ నుండి 18 వరకు నిర్వహించనున్న అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం సంబంధించి జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా ఎస్పీ కె నరసింహా తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగి ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండ ప్రజలకు అవగాహన కల్పించడానికి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలలో జిల్లా యంత్రాంగం బాధ్యతగా తీసుకొని ప్రజలను, విద్యార్థులను, యువత ను చైతన్యవంతం చేయాలని సూచించారు. రహదారుల పైన లోపాలను గుర్తించి సవరించాలని జాతీయ రహదారుల సంస్థ అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేసి 13వ తేదీ నుండి పెద్ద ఎత్తున గ్రామాలలో రోడ్డు భద్రత అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.. రోడ్డు ప్రమాదాలకు అధిక లోడు తో వాహనాలు కారణమవుతాయని, ఆటోలలో, ట్రాలిలలో ఎక్కువ మందితో ప్రయాణం ప్రమాదకరమని తెలిపారు. అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన రోడ్డు భద్రత అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు.తదుపరి కలెక్టర్ వరి ధాన్యం కొనుగోలు, సెన్సెక్స్ పై చర్చించారు.ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్, కె.సీతారామారావు, అడిషనల్ డీసీపీ రవీందర్ రెడ్డి, జెడ్పి సి ఇ ఓ శిరీష, డిఎంహెచ్వో వెంకటరమణ, డీఈవో అశోక్, ఆర్టిఓ జయప్రకాశ్ రెడ్డి, సిపిఓ కిషన్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి చేయూతనివ్వండి

**అడ్డగూడూరు, ఏప్రిల్ 10 (ప్రభాత వార్త)**



:భారత గడ్డపై వందేళ్ల పోరాట చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దేశాన్ని మతోన్మాద, కార్పొరేట్ శక్తుల నుండి విముక్తి చేసి సమసమాజ స్థాపన కోసం నిరంతరం పోరాటాలు సాగించిందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చెడె చంద్రయ్య తెలిపారు.శుక్రవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో "ఇంటింటికి సిపిఐ – పోరాటాల పార్టీకి చేయూత నివ్వండి" అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఎప్పుడూ ముందుండి పోరాడుతుందని, ప్రజలు పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రేకల శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు ఉప్పుల శాంతి కుమార్, కంచనపల్లి ఉపసర్పంచ్ బెల్లి శ్రీకాంత్, కందుకూరి వెంకన్న, బొనుగా సుదర్శన్ రెడ్డి, సోలిపురం నాగిరెడ్డి, సుందరయ్య కిషోర్, ప్రసాద్, సంతోష్, వంశి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీఠ

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం బడ్జెట్లో పెద్దపీట వేసిందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు .శుక్రవారం ఆయయాదాద్రి భువనగిరి జిల్లాలో చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భువనగిరి పట్టణంలోని లింగ బసవ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.చేనేత రంగాన్ని ఆదుకోవడమే లక్ష ్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల కింద జిల్లాకు కోట్ల రూపాయల నిధులు విడుదలయ్యాయి. చేనేత రుణమాఫీ పథకం కింద రూ.19.24 కోట్లు, నేతన్న భరోసా పథకం కింద రూ.3.29 కోట్లు, నేతన్న బీమా పథకం కింద రూ.2.40 కోట్లు మొత్తం చేనేత కార్మికులకు అందజేశారు. ఈ నిధులు కార్మికుల ఆర్థిక ఇబ్బందులను తగ్గించి, చేనేత రంగానికి ఊతమివ్వనున్నాయని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ, చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి జీవనోపాధి మెరుగుపడేలా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం, అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు, వెంకారెడ్డి, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మ, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, అధికారులు, సిబ్బంది , పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు



## రైతు సంఘం మూడవ మహాసభ



అనంతగిరి ఏప్రిల్ 10: ప్రభాతవార్త

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు,వ్యవసాయ వ్యతిరేక విధానాలపై చర్చించడంతో పాటు ఉద్యమాల కార్యాచరణ రూపకల్పనకు తెలంగాణ రైతు సంఘం మహాసభలను వేదికగా చేసుకోనున్నామని రైతు సంఘం ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు తెలిపారు.మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో గోపతి గోపయ్య అధ్యక్షతన జరిగిన రైతు సంఘం మూడోవ మహాసభను నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేశ్వరరావు మాట్లాడాతు దేశంలో 50శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నా కేంద్ర బడ్జెట్లో కనీస కేటాయింపులు చేయలేదని ఆరోపించారు.అంతేకాక విద్యుత్ సవరణ చట్టం తీసుకొచ్చి ఎరువులపై సబ్సిడీ తొలగించారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా బడ్జెట్లో అరకొర కేటాయింపులతో రైతులను మోసం చేసిందన్నారు.ఈ సమావేశంలో సిపిఎం మండల పార్టీ కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, రైతు సంఘం జిల్లా నాయకులు షేక్ సైదా,సాదే కోటేశ్వరరావు, గోపి బిక్షమయ్య, కొండమడుగుల చిన్న వెంకటేశ్వర్లు,మన్యం వెంకటయ్య,మల్లంపల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## నోష్ ల్యాబ్ లో అగ్నిప్రమాద ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశం

చిట్యాల రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :

వెలిమినేడు గ్రామ శివారులోని నోష్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో గురువారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాద ఘటనలో ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం పాఠకులకు విదితమే. శుక్రవారం ప్రభుత్వ విప్, వేముల వీరేశం జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్‌తో కలిసి పరిశ్రమలో ఘటన జరిగిన బ్లాక్ 2ను పరిశీలించారు. ప్రమాదం జరిగిన సమయంలో బ్లాక్ లో ఎంతమంది కార్మికులు పనిచేస్తున్నారు. పరిశ్రమలో కార్మికుల భద్రత కోసం చేపడుతున్న చర్యలను ఆరా తీశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, అగ్నిమాపక శాఖ, స్థానిక తహసిల్దార్, ఎంపీడీవోలు తక్షణమే సమగ్ర నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమ, పర్యావరణ అనుమతులు, ఉద్యోగుల భద్రతకు తీసుకున్న చర్యలపై పూర్తి వివరాలు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ విప్, వేముల వీరేశం మాట్లాడుతూ పరిశ్రమల యాజమాన్యం ఉద్యోగులు, ప్రజల భద్రతపై పూర్తి బాధ్యత వహించాల్సిందేనని, నిర్లక్ష్యం తేలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. అలాగే జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గాయపడిన ఇద్దరిలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయని, వారికి హైదరాబాద్ లోనే డీఆర్ డీఎల్ అపోలో ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. బాధిత ఉద్యోగుల కుటుంబాలకు పరిశ్రమ తరఫున అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని యాజమాన్యాన్ని ఆదేశించినట్లు తెలిపారు. వివిధ శాఖల ద్వారా సమగ్ర విచారణ కొనసాగుతోందని వెల్లడించారు.గతంలోనూ ప్రమాదం.. భద్రతా లోపాలే కారణమా? గతంలో జరిగిన ఘటనల తర్వాత కూడా సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లే తాజా ప్రమాదం జరిగిందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రియాక్టర్ ప్రాంతంలో మళ్లీ ప్రమాదం చోటుచేసుకోవడం పరిశ్రమ భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఈ పరిశ్రమలో గతంలో కూడా రియాక్టర్ల వద్ద గ్యాస్ లీకేజీలు, చిన్న మంటల ఘటనలు జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రతి ఘటన తర్వాత తాత్కాలిక చర్యలు తీసుకున్నప్పటికీ, శాశ్వత భద్రతా చర్యలు అమలు కాలేదనే విమర్శలు ఉన్నాయి. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయకపోవడం, కార్మికులకు తగిన రక్షణ పరికరాలు అందించలేదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం మళ్లీ జరిగిన ప్రమాదం, ఈ ఆరోపణలకు బలం చేకూర్చే విధంగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు డిమాండ్ చేస్తున్నారు.అనుమతుల్లేకుండా పరిశ్రమను విస్తరణ ?గ్రామస్తుల ఆరోపగత కొద్దిరోజులుగా పరిశ్రమలో ఎలాంటి అనుమతులు లేకుండా పరిశ్రమ విస్తరణ పనులు చేపడుతున్నారని, సామర్థ్యానికి మించి ఉత్పత్తి జరుగుతుందని వెలిమినేడు, బొంగోనిచెర్వు, పిట్టంపల్లి గ్రామస్తులు పలువురు ఆరోపిస్తూ ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాకుండా కార్మికులకు సరైన భద్రత చర్యలు చేపట్టడం లేదని కార్మిక చట్టాలను కాలరాసి పరిశ్రమ యాజమాన్యం లాభాలకే ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ శ్రీదేవి, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తహసీల్దార్ ఎం. విజయ్ కుమార్, సీఐ కె. నాగరాజు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం, మున్సిపల్ చైర్పర్సన్ పందిరి గీత రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మినరసింహ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.





## ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు



డిండి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త,

డిండి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శుక్రవారం డిండి గ్రామ సర్పంచ్ నల్లగంతుల రవి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి రవి మాట్లాడుతూ జాతీయ రహదారి కావడంతో పలు గ్రామాల నుంచి వందల సంఖ్యలో ప్రయాణికులు వస్తుంటారన్నారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామ న్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోరటి జంగయ్య, ఉప సర్పంచ్ కౌసర్ రషీద్, వార్డు సభ్యులు భూషిపాక బాలయ్య, గుర్రం సురేష్, మూడవత్ జైపాల్, నూకం చంద్రయ్య, అమృత్, కుత్తటి మహేష్, కర్నాటి అజయ్ కుమార్, పొలం రాంబాబు, వావిల్లా బాలరాజు ల పాల్గొన్నారు.

## పోరాటాలకు చేయూతగా విరాళాలివ్వండి



డిండి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త,

డిండి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇంటింటికి సిపిఐ కార్యక్రమానికి విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు తూ్నా బుచ్చిరెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకుని దేశాన్ని మతోన్మాద కార్పొరేట్ కబంధ హస్తాల నుండి విముక్తి చేసి సమ సమాజ స్థాపనకై రాజీలేని పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. కార్మిక, రైతు, మహిళా, విద్యార్థి, యువజన తదితర ప్రజా సంఘాలు నిర్మించి వెట్టి చాకిరి విముక్తి కార్మికులను కర్షకులను దోపిడి నుండి విముక్తి చేయడానికి పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నది ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తూ రైతుల హక్కులను కాలరాసే విధంగా మూడు రైతు చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు. అదేవిధంగా కార్మిక హక్కులను హరించే 4 కార్మిక కోడ్ లను విద్యా ప్రవేటీకరణ ఉద్యోగ అవకాశాలను కల్పించకపోవడం నరేగా (ఉపాధిహామీ) చట్టాన్ని పూర్తిగా మార్చివేసిందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఎల్ఐసి, బ్యాంకులు, టెలికామ్, గనులు చివరకు రక్షణ రంగాన్ని కూడా ప్రైవేటు పరం చేస్తూ ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని తెలిపారు. ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహిస్తూ కాంట్రాక్టు విధానాన్ని అమలు చేస్తున్నది.నీళ్లు నిధులు నియామకాల కొరకు పోరాడి 1200 మంది అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ఆ ఆశయాలు నేటికి నెరవేరలేదని, ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటింటికి సిపిఐ లో భాగంగా పార్టీ కార్యకర్తలు మీ సహాయం కోరుతూ మీ వద్దకు వస్తున్నారని, శ్రేయోభిలాషులు, వ్యాపారులు, కార్మికులు, ఉద్యోగస్థులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు తమవంతుగా విరాళాలు అందించి సిపిఐ పార్టీకి చేయూతనివ్వాల్సిందిగా ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎండి మైనోద్దీన్, సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శులు బొల్లె శైలేష్, తిప్పర్తి విజేందర్ రెడ్డి, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్, ఏఐటీయూసీ హయత్ నగర్ మండల అధ్యక్షులు దాసరి కిరణ్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ కుమార్,గ్రామశాఖ కార్యదర్శులు సోమిడి శ్రీను, దుబ్బ లక్ష్మారెడ్డి, వంకేశ్వరం చక్రి, కొత్తగోళ్ళ చిన్న జంగయ్య, దొడ్డి ఇద్దయ్య,గోవర్ధన్, గంగయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ సోమన్న సేవలు చిరస్మరణీయం



కట్టంగూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త,

జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, దివంగత కాపుగంటి సోమన్న కట్టంగూర్ గ్రామానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కట్టంగూర్ ఉపసర్పంచ్ గుండు రాంబాబు గౌడ్ , మండల కాంగ్రెస్ నాయకులు గద్దపాటి దానయ్య, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు మిట్టపల్లి శివ శంకర్ లు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కట్టంగూర్ లో శుక్రవారం నిర్వహించిన కాపుగంటి సోమన్న 26వ వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొని సోమన్న విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమన్న పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, కొంపెల్లి యాదయ్య గౌడ్, ఎరుకల సైదులు గౌడ్, గంటెకంపు లింగయ్య, వార్డు సభ్యులు ఐతగోని సైదులుగౌడ్, కానుగు శ్రీను, ముశం లావణ్య ఉమేష్, ఎరుకల శశిధర్ గౌడ్, బొమ్మగాని మహేష్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు, కాపుగంటి సోమన్న తనయుడు కాపుగంటి నరేష్, పొడిచేటి శ్రీకాంత్, యామగోని వెంకట్ గౌడ్, నేడి విజయకుమార్, పాండు రాములు, మద్దెల గణేష్ గౌడ్, పోగుల శివ, కోలా భోలేషావలీ బాబా తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో అండగా నిలిచిన గణేష్ 33 వ సారి రక్తదానం

నార్కట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 10



33వ సారి రక్తదానం చేసిన అపద్బాంధవ్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు పొట్టగంగ గణేష్ నల్లగొండలోని సూర్య హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పిచ్చమ్మ అనే రోగికి ఆపరేషన్ కోసం అత్యవసరంగా రక్తం అవసరమైంది. రక్తం అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్న సమయంలో బాధిత కుటుంబ సభ్యులు అపద్బాంధవ్ ఫౌండేషన్‌ను సంప్రదించారు. సమాచారం అందుకున్న వెంటనే ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు, దోమలపల్లి గ్రామానికి చెందిన పొట్టగంగ గణేష్ స్పందించి, తన 33వ సారి ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేశారు. ఆయన సమయోచిత సహకారంతో రోగికి అవసరమైన రక్తం అందడంతో కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ నల్లగొండలో రక్త కొరత లేకుండా చేయడం తమ లక్ష్యమని, సమాజంలో ప్రతి ఒక్కరూ రక్తదానంపై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు పూర్తయి, కనీసం 45 కిలోల బరువు ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని ఆయన తెలిపారు.





## పుట్టినరోజు సందర్భంగా మంత్రులను పిసిసి చీఫ్ ను కలిసిన మండల అధ్యక్షులు



**తిరుమలగిరి ఏప్రిల్ 10 ప్రభాతవార్త.**

కాంగ్రెస్ పార్టీ తిరుమలగిరి మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం నాడు హైదరాబాదులో పౌర సరఫరా శాఖ మంత్రివర్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఎసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వతం రెడ్డి లను వేరువేరుగా వారి నివాసంలో  కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు వారి వెంట కాంగ్రెస్ నాయకులు నవీన్ చారి మార్కెట్ డైరెక్టర్ రాపాక సోమేశ్ ఎండి ఆఫీస్ సర్పంచులు చిరంజీవి రామోజీ కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి మసీద్ తదితరులు ఉన్నారు.

## ఐకెపిల ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలి



**తిరుమలగిరి ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండల కేంద్రంలో మొక్క జొన్నలను ఐకెపి సెంటర్ నిర్వహించి మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడం లింగయ్య అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో అయినా గాని లేదా ఐకెపి సెంటర్ల ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని ఆయన అన్నారు సంవత్సరం పొడుగునా మొక్కజొన్నలను ఏరోజైనా మార్కెట్ ధర కొనుగోలు చేసినట్లయితే రైతులకు లాభసాడిగా ఉందని ఆయన చెప్పారు తిరుమలగిరి మార్కెట్ యార్డ్ లో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం లేకపోవడం వలన దళారుల వద్ద రైతులు మోసపోవలసిన పరిస్థితి ఎదురవుతుందని రైతుకు అలాంటి పరిస్థితి రాకుండా ప్రభుత్వం చొరవ తీసుకొని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు మొక్కజొన్నలకు మద్దతు ధరగా  ధర 2400 కనీసం గిట్టుబాటు ధర 3000 రూపాయలు ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తూ ఉంది ఈ మొక్కజొన్న రైతులను దృష్టిలో పెట్టుకుని అతి తొందర్లో మార్కెట్ యార్డ్ లో గాని ఐకెపి సెంటర్ నిర్వహించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాము ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో  రై సంఘం మండల కార్యదర్శి కడారి లింగయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిత్తలూరు సోమయ్య జూపతి రాములు సత్తయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 10 ప్రభాత వార్త.**



మండలంలో వివిధ గ్రామాల్లో రైతు పండించిన ధాన్యాన్ని ఇంతవరకు కొనుగోలు కేంద్రం ప్రారంభించకపోవడం శోచనీయమని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు యాస ఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు ఎంతో కష్టపడి పండించిన పంటను దళారి చేతిలో మోసపోకుండా చూడాలంటే ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవ తీసుకొని కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు .రైతులు ఇప్పటికే కష్టాలలో ఉన్న పంట కు పెట్టుబడి పెట్టిన కరెంటు లేక బీడు గా మారి పొలాలు ఎండిపోయాయని  పంట ధాన్యం నష్టపోకుండా ఉండాలంటే వెంటనే కొనుగోలు కేంద్రాలతో ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.

## నోముల పుల్లయ్య సతీమణి పుష్పలతకు నివాళులు అర్పించిన పలువురు రాజకీయ నాయకులు

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త):**



అర్వపల్లిలో కాంగ్రెస్ నాయకుడు నోముల పుల్లయ్య సతీమణి నోముల పుష్పలత శుక్రవారం అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందడంతో, ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి పలువురు రాజకీయ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అర్వపల్లి గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఉప సర్పంచ్ మామిడి శ్రీనివాస్ ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ్ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల రాంబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భైరబోయిన మహారాజ్, మాజీ ఎంపీటీసీ కనుకు శ్రీనివాస్‌తో పాటు వార్డ్ సభ్యులు మామిడి మల్లేష్, లింగంపల్లి సైదులు, నోముల కార్తీక్, మేడి సంపత్, సాయిని వీరస్వామి, అంకిరెడ్డి ప్రశాంత్ తదితరులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఆమె మృతిపై సంతాపం వ్యక్తం చేశారు.

## రావిపహాడ్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా సాయికుమార్

**బీబీనగర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**



మండలంలోని రావి పహాడ్ గ్రామంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆదేశాల మేరకు సర్పంచ్ మేడబోయిన వెంకటేష్, ఉప సర్పంచ్ ఇంద్రియాల బిక్షపతి, వార్డు సభ్యులు ఆవుల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన బీఆర్ఎస్ గ్రామ శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా ఎరసాని సాయి కుమార్ యాదవ్ ఉపాధ్యక్షుడిగా తోటకూరి నరసింహ్మా ప్రధాన కార్యదర్శిగా ఎరసాని భాను యాదవ్ లను ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడిగా ఆవుర్లబాలకృష్ణ యాదవ్ ఉపాధ్యక్షులుగా ఎర్ర సాని మహేష్ ప్రధాన కార్యదర్శిగా భాను ప్రసాద్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఎరసాని సాయి కుమార్ యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.  పార్టీలోని అందరి సహకారంతో ముందుకు సాగుతానని, కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆవుర్ల పాండు, ఇంద్రియాల శంకరయ్య, బొల్లెపల్లి నరసింహ్మా, కోసాని నవీన్, మైలారం శ్రీకాంత్, ఆవుర్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఎల్ వో సి చెక్ అందజేత

**వలిగొండ  ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**

మండలంలోని నాగారం గ్రామానికి చెందిన బొడిగె లింగస్వామి అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసర వైద్యం కోసం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన 2,50,000 రూపాయల ఎల్ఓసి చెక్ ను శుక్రవారం బాధితుని కుటుంబ సభ్యులకు  మాజీ మండల పార్టీ అధ్యక్షులు గరిసె రవి, మాజీ ఎంపీటీసీ వంగాల అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు జక్క జంగారెడ్డి, కొంపెల్లి మహేష్ గౌడ్ లు అందజేశారు. ఎల్వోసీని మంజూరు చేసిన ఎమ్మెల్యే కి, చెక్కు మంజూరు కోసం  కృషిచేసిన బెలిదే నాగేశ్వర్ కి,నాయకులకు కృతజ్ఞతలు  తెలిపారు

## పేదింటి ఆడపిల్లలకు వరం కళ్యాణ లక్ష్మి పథకం

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పెద్ద అడిశర్లపల్లి, 10 ఏప్రిల్ ప్రభాతవార్త:పేదింటి ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మి  ్మ షాది ముబారక్ పథకాలు వరంలా మారాయని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు, శుక్రవారం నాడు పీఏ పల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి  ్మ చెక్కులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపడుచుల పెండ్లిలకు ప్రభుత్వం అందిస్తున్న మంచి పథకం కళ్యాణ లక్ష్మి  ్మ పథకం అని అన్నారు, ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం తల్లిదండ్రులు అప్పులు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వ కల్యాణ లక్ష్మి  ్మ షాది ముబారక్ పథకాల కింద అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, వంగాల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య, మాజీ ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్మటి సతీష్ రెడ్డి, డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి, కుక్కల గోవర్ధన్ రెడ్డి, బోడియా నాయక్, తాసిల్దార్ జయశ్రీ, ఎంపీడీవో ఎల్ చంద్రమోళి,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మహిళను వేధించిన ఫీల్డ్ అసిస్టెంట్‌పై కేసు నమోదు

**అడ్డగూడూరు, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త)**



:మండల పరిధిలోని గట్టసింగారం గ్రామానికి చెందిన ఉపాధి హామీ తాత్కాలిక ఫీల్డ్ అసిస్టెంట్ ఈదుల రమేష్‌పై మహిళను లైంగికంగా వేధించిన ఆరోపణలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకట్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం, ఉపాధి హామీ పనులకు వచ్చే ఓ మహిళను అసభ్యకరంగా వేధిస్తూ లైంగిక కోరిక తీర్చాలని ఒత్తిడి చేయడంతో పాటు, అంగీకరించకపోతే పనిలో ఆటంకాలు కల్పిస్తానని బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాక, గతంలో జరిగిన వాట్సాప్ వీడియో కాల్ సంభాషణలను బయటపెడతానని బెదిరించినట్లు తెలిపారు. ఇటీవల ఆ మహిళతో మాట్లాడిన వీడియో కాల్‌కు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో పాటు వాట్సాప్ డీపీగా ఉంచినట్లు మహిళ ఫిర్యాదులో పేర్కొన్నారని అన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసుకు సంబంధించి పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోందని, నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పేర్కొన్నారు.

## భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



**భువనగిరి రూరల్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

నడికుడి నుండి బీబీనగర్ వరకు రెండవ లైన్ రైల్వే కట్ట (ట్రాక్) నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం కోటి యాభై లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా  డిమాండ్ చేశారు. శుక్రవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా రైల్వే ట్రాక్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులతో ముఖాముఖిగా చర్చించి మాట్లాడుతూ వందల సంవత్సరాలుగా వ్యవసాయాన్ని నమ్ముకొని భూమి మీద ఆధారపడి జీవిస్తున్న రైతులు ప్రభుత్వ అవసరాల పేరుతో భూములను గుంజుకోవడంతో వీధిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనాజిపురం గ్రామంలో ఒక ఎకరం బహిరంగ మార్కెట్లో కోటి యాభై లక్షల రూపాయలకు పైగా ధర పలుకుతుందని ప్రభుత్వం మాత్రం రిజిస్ట్రేషన్ రేటు ప్రకారం 22 లక్షల రూపాయలు ఎకరానికి నష్టపరిహారం చెల్లిస్తామని ప్రకటించడం విడ్డూరమని అన్నారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు, ఎంపీ, జిల్లా కలెక్టర్ లు బాధ్యత తీసుకొని రైల్వే కట్ట నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులందరికీ బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించాలని, రైల్వే డిపార్ట్ మెంట్ లో భూములు కోల్పోతున్న ఒక్కొక్క రైతు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని  కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదనూరి మల్లేశం , సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ రాయపురం సురేష్ , సిపిఎం శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్ , సిపిఎం గ్రామ నాయకులు తోటకూరి మల్లేష్ , బొల్లెపల్లి ప్రవీణ్ , రైతులు ఏదునూరి శ్రీశైలం , అందె శ్రీనివాస్ , గోగు మల్లేశం , ఏదునూరి కేశవులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్ ద్వారానే ఎరువుల పంపిణీ

**అడ్డగూడూరు, ఏప్రిల్ 10:**

రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూరియా బుకింగ్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ కొనసాగుతోందని మండల  వ్యవసాయ అధికారి పాండురంగ చారి తెలిపారు. ఖరీఫ్ 2026 సీజన్‌లో కూడా ఇదే విధానం అమలు కానుందని చెప్పారు. రైతులు తమ మొబైల్ నంబర్‌ను ఏప్రిల్ 20లోపు తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం సంబంధిత తినివీలను సంప్రదించాలని తెలిపారు. యాప్‌లో నమోదు చేసిన మొబైల్ నంబర్ ద్వారానే ఎరువులు పొందవచ్చని ఆయన స్పష్టం చేశారు